




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక








సంపుటి: 3 సంచిక: 245, పేజీలు - 09

బుధవారం, డిసెంబర్ 13, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## లోక్ సభ ముందుకు క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులు

### - తీవ్రవాద నిర్వచనంలో మార్పులివే

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో కాలం చెల్లిన బ్రిటీష్ చట్టాలను సవరిస్తూ కేంద్రం తీసుకొస్తున్న మూడు సవరణ బిల్లుల్ని హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇందులో కేంద్రం పలు కీలక మార్పులు చేసింది. వీటిలో తీవ్రవాద నిర్వచనాన్ని కూడా మార్చేసింది. ఇకపై ఆర్థిక అంశాల్లో చేసే నేరాలను కూడా తీవ్రవాదంగా పరిగణిస్తూ కేంద్రం చేసిన మార్పులపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ బిల్లులపై శుక్రవారం లోక్ సభలో ఓటింగ్ జరగబోతోంది. దేశంలోని క్రిమినల్ చట్టాల స్థానంలో మూడు సవరణ బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇవాళ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. చట్టాల్లోని కొన్ని సెక్షన్లను సవరిస్తూ, చాలా సవరణలు వ్యాకరణ దిద్దుబాట్లేనని తెలిపారు. ఈ మూడు చట్టాల్లో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యం చట్టం ఉన్నాయి. వీటిలో కేంద్రం పలు మార్పుల్ని ప్రతిపాదిస్తోంది. వీటిపై ఈ వారం చర్చ తర్వాత శుక్రవారం ఓటింగ్ చేపట్టేందుకు కేంద్రం

6లో



## వైజాగ్ షిఫ్టింగ్ పై హైకోర్టుకు జగన్ సర్కార్ క్లారిటీ

### - రిజిస్ట్రీ ముందు కీలక వినతి

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ప్రస్తుత రాజధాని అమరావతి నుంచి కాబోయే రాజధాని విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వాజ్యంపై మంగళవారం రెండో రోజు విచారణ జరిగింది. ఇందులో ప్రభుత్వం తమ వాదనను అఫిడవిట్ రూపంలో సమర్పించింది. అనంతరం దీనిపై వాదనలు సాగాయి. చివరికి

6లో

# కారుకు బైబై.. చేయికి జైజై




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోపాటు స్థానిక సంస్థల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలో లేకపోవడం,స్థానికంగా పార్టీ అభ్యర్థులు కూడా గెలవకపోవడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల మెజార్టీ ప్రజాప్రతినిధులు ప్రత్యామ్నాయంగా 'చేయి' పట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కారు దిగి హస్తం గూటికి చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు ఆరు నెలలోపు జరుగనున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తరపున పోటీ చేయాలని ప్రస్తుత బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు భావిస్తున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికలకు మరో ఏడాది గడువు ఉండడంతో చైర్మన్/చైర్‌పర్సన్, వైస్ చైర్మన్/వైస్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పాలకవర్గాలే ఉన్నాయి. పదేళ్లుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండడంతో అన్ని మున్సిపాలిటీలను బీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుంది. అయితే ఇప్పుడు బీఆర్ఎస్ ఓడిపోవడంతో, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలు వాటిని తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నారు.

### బెల్లంపల్లి, మంచిర్యాల..

ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తెలంగాణలోని బెల్లంపల్లి, మంచిర్యాల మున్సిపాలిటీల్లో ప్రస్తుత చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారు. బెల్లంపల్లిలో మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ గెలిచింది. దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస అస్త్రం సంధించారు. ఈమేరకు కమిషనర్‌కు పార్టీలకు అతీతంగా సంతకాలతో లేఖ ఇచ్చారు. ఇక మంచిర్యాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఉన్నారు. ఇప్పుడు అక్కడ కాంగ్రెస్ నేత ప్రేమ్‌సాగర్‌రావు గెలిచారు. దీంతో మంచిర్యాల మున్సిపాలిటీ పాలకవర్గంపై అవిశ్వాసానికి రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు.

6లో

## కుంగిపోవద్దు.. పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చూపిద్దాం

### - సంగారెడ్డిలో కృతజ్ఞత సభలో హరీశ్




**సంగారెడ్డి (ప్రశ్న న్యూస్)** ఓడిపోయామని అధికారంలోకి రాలేదని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కుంగిపోవద్దని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. వచ్చే పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చూపిద్దామని పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా హరీశ్ రావు హాజరయ్యారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది వచ్చినా

6లో

## ఏపీ ఫైబర్ నెట్ కేసులపై ఎవరూ మాట్లాడొద్దు

### - చంద్రబాబు, ఏపీ ప్రభుత్వానికి ఆదేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫైబర్ నెట్ స్కాంకు సంబంధించి సీఐడీ నమోదు చేసిన కేసులో నిందితుడిగా ఉన్న విపక్ష నేత చంద్రబాబు ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు చేసిన విజ్ఞప్తిపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు మంగళవారం ఆయనతో పాటు ఏపీ ప్రభుత్వానికి కీలక

6లో



## 2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగామి

### - ఇస్రో చీఫ్ సోమనాథ్

**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** చంద్రయాన్-3 చరిత్రాత్మక విజయం తర్వాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో కీలక ప్రాజెక్టుకు సిద్ధమైంది. 2040 నాటికి చంద్రునిపైకి తొలిసారిగా భారతవ్యోమగాములను పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మిషన్కోసం భారత్‌కు చెందిన వ్యోమగాములను

6లో

## సగం మంది మంత్రులకూ టిక్కెట్ లేనట్లే

### - జగన్ రిస్క్ చేస్తున్నారా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వై నాట్ 175 అన్న వైసీపీ ఉన్న కాండిడేట్లను మార్చుకుంటూ వెళుతోంది. సోమవారం ఒకేసారి 11మంది ఇన్‌చార్జులను మార్చేసిన పార్టీ మరి కొంత మంది రెడీగా ఉండాలని సిగ్నల్ పంపేసింది. లేటెస్ట్ బజ్ ఏంటంటే.. కనీసం సగం మంది మంత్రులు,మాజీ మంత్రులకు టికెట్లు నిరాకరిస్తున్నారు. అవును ఇది నిజమే. జనంలో బాగా పాపులర్ అయిన మంత్రులను పక్కన పెట్టడమే కాదు కొంతమంది సీనియర్ మంత్రులను ఎంపీ స్థానాలకు పంపిస్తున్నారు. వైసీపీ క్యాంప్ నుంచి అందుతున్న లేటెస్ట్ సమాచారం ఏంటంటే.?

### 10 మంది మంత్రులకు ఈ సారి టిక్కెట్ కష్టం

అంబటి, రోజా,

6లో

## 'టీఎస్పీఎస్సీ'ని ప్రక్షాళన చేయాలి

### - నియామకాలు, ప్రస్తుత పరిస్థితిపై రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కో శాఖపై రివ్యూ చేస్తూ వస్తున్నారు. రోజూ వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో సచివాలయంలో వరుసగా సమీక్షలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) పైన సంబంధిత అధికారులతో రివ్యూ చేశారు. కొద్ది నెలల క్రితం టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షలకు సంబంధించి క్వశ్చన్ పేపర్లు లీకైన అంశానికి సంబంధించిన వివరాలు, వాటిపై నమోదైన కేసుల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. టీఎస్పీఎస్సీ ఏర్పాటు చైర్మన్ సహా సభ్యుల నియామకానికి సంబంధించిన అర్హతలు, ఇతర అంశాలపై రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఉద్యోగ నియామకాలు, ఉద్యోగ ప్రవేశ పరీక్షలు అత్యంత సమర్థంగా నిర్వహిస్తున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) తోపాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును రీసెర్చ్ చేసి సవివరమైన రిపోర్ట్ అందజేయాల్సిందిగా రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాలకు సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా తగు మార్గ దర్శకాలను రూపొందించాలని సీఎం ఆదేశించారు. కమిషన్‌కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, కావాల్సిన సిబ్బందిని వెంటనే కల్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటి దాకా చేపట్టిన ఉద్యోగ నియామకాలు, ఇంకా భర్తీ చేయాల్సిన ఉద్యోగాల స్థితి, పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై రేవంత్ రెడ్డి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ - 1, ఏఈఈ లాంటి

6లో



6లో

## గజగజ వణకాల్సిందే

### - తెలంగాణలో వచ్చే 3 రోజులు గడ్డకట్టే చలి

### - వాతావరణ శాఖ కీలక అప్డేట్



## దయచేసి ఆస్పత్రికి రాకండి

- ఆస్పత్రి నుంచి కేసీఆర్ వీడియో సందేశం
- ఎవరూ రావొద్దు, ఇబ్బంది కలిగించొద్దంటూ విజ్ఞప్తి
- కేసీఆర్‌ను చూసేందుకు వస్తున్న ప్రజలు, ప్రముఖులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తనను పరామర్శించేందుకు ఆస్పత్రికి రావొద్దంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కోరారు. సోమాజిగూడ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించేందుకు నిత్యం వేలాది మంది ఆస్పత్రికి వస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అగ్ర హీరో చిరంజీవి, నటుడు ప్రకాష్

6లో

## ఇందిరా నగర్ నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**- రూ 1.75 ఒక కోటి డెబ్బై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ లో 1.75 ఒక కోటి డెబ్బై ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయం తో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఇందిరా నగర్ కాలనీలో నెలకొన్న ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరినది అని, మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నాం అని ,కాలనీ ప్రజలకు వర్షాకాలంలో నెలకొన్న ఇబ్బందులు, వరద ముంపు వంటి సమస్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకొని నేడు వరద నీటి కాల్వ నిర్మాణం పనులు చేపట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చేస్తున్నామని, రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలనీ,వరద నీటి కాల్వ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,గత వర్షాకాలంలో నాలా పొంగి ప్రవహించడం ద్వారా ఇండ్లలోకి నీరు ప్రవహించి ,పరిసరాలు నీటమునిగిన పరిస్థితి విదితమే దీనిని దృష్టిలో పెట్టుకొని మళ్లీ పునరావృతం కాకుండా పనులు చేపట్టామని ,నాలా లో పేరుకుపోయిన చెత్త, మట్టిని పూడిక తీత ద్వారా తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంతిని డిఈ దుర్గ ప్రసాద్,ఏఈ సంతోష్ రెడ్డి, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీనాయకులు అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా, అంజద్ పాషా,సందీప్ రెడ్డి,ఇబ్రహీం,ఖాసీం,అశు, అజ్జు, రాహుల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో నివసించే లక్ష్మమ్మ (64) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ పంతులు, శివ శంకర్, నాగేష్, రవి, రామస్వామి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేగా గాంధీ హ్యాట్రిక్ విజయం

**- శేరిలింగంపల్లి నుండి గాంధీ అభిమాని యాదాద్రికి సైకిల్ యాత్ర**

**- జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ తుల్జభవాని అమ్మవారి ఆలయం నుండి యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వరకు సైకిల్ యాత్ర, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అరేకపూడి గాంధీ విజయం సాధించినందుకు సైకిల్ యాత్రను చేపట్టిన వి శ్రీనివాస్. ఈ శుభసందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సైకిల్ యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా తుల్జభవాని అమ్మవారి ఆలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమక్షంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కటిక రాంచందర్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, పాండు ముదిరాజ్, డా. రవి కుమార్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, నూకల సంపత్, నారాయణ, బుచ్చయ్య, మురళి, పవన్, భీమని శ్రీను, మహేష్, సాయి నందన్, జమ్మయ్య, శ్యామ్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పలితలలో మెదక్ జిల్లాను మొదటి స్థానం లో ఉంచాలి .

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ఇంటర్ పలితాలలో మెదక్ జిల్లా ను, రాష్ట్ర%శీ% లోనే మొదటి స్థానం లో ఉంచాలని ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ లను అదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యలయం లోనీ సమావేశ మందిరంలో ఇంటర్ కళశాల ప్రిన్సిపల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉతిర్ణత కోసం, సబ్జెక్ట్ వారీగా, అర్హులైన ,అనుభవం గల సబ్జెక్ట్ నిపుణులతో మెటీరియల్ ను తయారు చేసి,విద్యార్థులకు అందజేయాలన్నారు. విద్యార్థుల , వారి సామర్థ్యాన్ని బట్టి ఏ ,బి ,సి ,డి గ్రూప్ లు గా విభజించలన్నరు. కళాశాలల్లో తల్లితండ్రుల తో సమావేశాలు ఏర్పాటు చేయాలని ,డ్రాప్ఔట్ శాతం తగ్గించలాని కళాశాల ప్రిన్సిపాల్ లకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్విద్యాధి, కారిసత్యనారాయణ ,ప్రిన్సిపల్స్ శశిధర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీదేవి ,అవనిష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటా అంతర్జాతీయ సాహితీ సదస్సు 2023

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ఆటా వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆటా అంతర్జాతీయ సాహితీ సదస్సు ఏర్పాటు జరగనుంది. ఆరోజు ఉదయం 9.30 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కొలకలూరి ఇనాక్, ముఖ్య అతిధిగా నందిని సిధారెడ్డి హాజరవుతున్నారు. వేణు నక్షత్రం ఆహ్వానం పలుకుతారు. కార్యక్రమానికి విచేసే ప్రముఖులు ఆటా మాట పేరుతో మధు బొమ్మినేని మాట్లాడుతారు. సాహిత్య వేడుకలు పేరుతో జయంత్ చల్లా, ఆటా సాహిత్య సేవలు పేరుతో రాజేశ్వరరావు టేక్మాల్ మాట్లాడనున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మీడియారంగం అంశంపై కాసుల ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శాంతి స్వరూప్, ఐనంపూడి లక్ష్మీ, జె. శ్రీనివాస్, సంగిశెట్టి శ్రీనివాస్, స్వామి ముద్దం, జెఎల్ నరసింహారెడ్డి, నలిమెల భాస్కర్, దెంచనాల శ్రీనివాస్, కొలకలూరి మధుజ్యోతి, నరాల రామిరెడ్డి, కొండపల్లి నీహారిణి తదితరులు హాజరవుతున్నారు.టేకులపల్లి గోపాల్ రెడ్డి, మధురాంతకం నరేంద్ర, మధుబాబు, పెద్దింటి అశోక్ కుమార్, సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి, మహ్మద్ గౌస్, హుమయూన్ సంఘీర్, పత్తిపాక మోహన్, ఎస్.వి. సత్యనారాయణ, మువ్వా శ్రీనివాసరావు, నాళేశ్వరం శంకరం, ఏనుగు నరసింహారెడ్డి, మందరపు హైమవతి, కొండపల్లి నీహారిణి, కందకూరి శ్రీరాములు, జల్లేపల్లి బ్రహ్మం, కవి యాకూబ్, వెల్దండి శ్రీధర్, రవీందర్ మనుకూరి, గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, దేశపతి శ్రీనివాస్, పెంచలదాస్ తదితరులు పాల్గొంటున్నారు. ముగింపు కార్యక్రమానికి జి. కిషన్ రావు అధ్యక్షత వహిస్తే, ముఖ్య అతిథులుగా జూలూరి గౌరీ శంకర్, మంత్రి శ్రీదేవి, విశిష్ట అతిధిగా యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ హాజరుకానున్నారు. తప్పెట రామ ప్రసాద్ రెడ్డి, బలగం వేణు, అల్లాణి శ్రీధర్, మామిడి హరికృష్ణ, షరీఫ్ మహ్మద్ కూడా ఈ సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాలు ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని, ఆటా ప్రెసిడెంట్ ఎలక్ట్ ఆటా వేడుకలు చైర్ జయంత్ చల్లా, కో చైర్ వేణు సంకినేని, లిటరరీ కమిటీ చైర్ వేణు నక్షత్రం ఆధ్వర్యంలో జరగనున్నాయి.

## పోస్ట్ ఆఫీస్ ఉద్యోగుల సమ్మె



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోజిడియోస్ ఉద్యోగులు నుంచి నిరవధికంగా సమ్మె చేయడం జరుగుతుంది. పనికి తగ్గ వేతనం లేదు 8 గం. ల పని కల్పించి పనికి తగిన వేతనం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి ఎన్ని రోజులైనా సమ్మె నిరవధికంగా కొనసాగిస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు గ్రాడ్యూటీ పెంచాలి.వైద్య సౌకర్యం లేదు పల్లెల్లో వారికి రూమ్ లేదు బిఓకే రూమ్ రెంట్ కూడా ఇవ్వడం లేదు ఇవన్నీ మాకు కల్పించి మాకు పనికి తగిన వేతనంఇవ్వాలని టార్గెట్ల ద్వారా చాలా వేదనకు గురి చేస్తున్నారు. టార్గెట్లు కూడా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచ్ ఆఫీస్ ల సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇందులో న్యానంది నరహరి, దమ్మన్న పేట ఉమేందర్, దుబ్బాక సత్యనారాయణ, పోషాద్రి, సిరికొండ లింగం, బాలకృష్ణ, నరసయ్య, రవి, రఘుపతి, నరేందర్, ఖుర్షద్, ప్రశాంత్, అశోక్ గౌడ్, అనిల్ రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది ఈ మంగళవారం రోజు నుంచి రోజు ఇదేవిధంగా నిరవధికంగా సమస్య పరిష్కారమయ్యే వరకు ఈ సమ్మెను కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం.

## యశోద ఆసుపత్రిలో కెసిఆర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో బీఆర్ఎస్ నేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి పరామర్శించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మంత్రి సీతక్క'ను కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసినా అచ్చునూరి కిషన్

**తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ**





ములుగు (ప్రశ్న న్యూస్ ) హైదరాబాద్ లో ములుగు ఎమ్మెల్యే, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా'తో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, ఉపాధ్యక్షులు బానోత్ లక్ పతి, బొమ్మకంటి రమేష్, బండి రమేష్, మాలోత్ యాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ బాస్ ని కలిసిన ఎమ్మెల్యే లాస్య



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ తాజా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత పరామర్శించారు.హైదరాబాద్ సోమాజీగూడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అయనను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే లాస్యనందిత ఆకాంక్షించారు.కంటోన్మెంట్ నియోజకవర్గము నుండి తండ్రి సాయన్న వారసత్వాన్ని పునికి పంచుకొని రాజకీయాల్లోకి వచ్చిన లాస్య నందిత గతంలో కార్పొరేటర్ గా గెలిచి జిహెచ్ఎంసిలో అడుగుపెట్టారు.ఆ తర్వాత జరిగిన కొన్ని పరిణామాలు తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా మార్చి వేశాయి,తండ్రి సాయన్న మరణాంతరం తర్వాత లాస్య పేరు అనూహ్యంగా తెర మీదికి రావడం,తండ్రి రాజకీయ వారసురాలుగా కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి బరిలో నిలిచి విజయం సాధించి మాజీ సిఎం కేసిఆర్,కేటీఆర్ ల కలను నెరవేర్చారు.సాయన్న తర్వాత లాస్యను గెలిపించిన ప్రజలు కేసిఆర్ కు కానుకగా అందించారు.బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో కేసిఆర్ ఫామ్ హౌస్ కి చేరడం ఆ తర్వాత కొన్ని పరిణామాలు చోటుచేసుకుని ఆయన అనారోగ్యం పాలయి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే,కాగా కేసిఆర్ తనకు తండ్రి లాంటి వాడని లాస్య నందిత వివరించారు.త్వరగా కోలుకొని ప్రజల మధ్య నిలువాలని ప్రతిపక్ష పాత్రను పూర్తిస్థాయిలో పోషించి అధికార పక్షాన్ని నిలదీయాలని కోరుకున్నారు.బిఆర్ఎస్ మహిళా నాయకురాలు నివేదిత, సోదరితో పాటు గులాబీ బాస్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## అంజన శ్రీ నీ అభినందించిన జిల్లా అధికారులు




రాయికల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మకంటి అంజన శ్రీ అనే దివ్యాంగురాలుఒక కాలు లేకున్నా కృతిమ ఆవయవంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కటోర శ్రమతో కూచిపూడి నాట్యం నేర్చుకొని అనేక వేదికలపై ప్రదర్శలు ఇచ్చి జూనియర్ సుధాచంద్రన్ గా పేరు తెచ్చుకున్నది.అంతర్జాతీయ దివ్యాంగురాల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నృత్య ప్రదర్శన ఇచ్చి ఆహుతలను అలరింప జేసింది. ఆమె నాట్యానికి ముగ్దురాలైన అడిషనల్ కలెక్టర్ బీ ఎస్ లత జిల్లా వెల్పర్ అధికారి అడేపు భాస్కర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బొమ్మ కంటి అంజన శ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా.?

**- పాఠశాలలో ఫీజు కట్టకపోతే పరీక్షలు రాయనివ్వరా.? - విద్యాశాఖ అధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపణలు**
**- డీఈవో, ఎంఈఓ, పాఠశాలలో జరుగుతున్న పరిస్థితులపై విచారణ చేపట్టరా.?**

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అనుమతి లేని పాఠశాలలు వాటి పై చర్యలు తీసుకోరా.? పరీక్షల సమయం కాకుండా నెలకోసారి పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రుల వద్ద ఫీజులు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఫీజులు కట్టకపోతే పిల్లలను బయట నిలబెట్టి పరీక్షలు రాయనీయకుండా మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని తల్లితండ్రులకు పిల్లలు వారి బాధను వివరిస్తూ ఫీజు కడితేనే మేము పాఠశాలకు వెళ్తామని ఫీజు కట్టకపోతే పాఠశాలకు వెళ్ళమని పిల్లలు ఏడుస్తూ చెబుతున్నారని ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం పాఠశాలలు ఉన్నాయా.? ఇష్టానుసారంగా పాఠశాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేస్తున్నారా.? అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తానన్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విద్యార్థుల పరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పాఠశాలలు నడుస్తున్నాయా అని కూడా డిఇఓ, ఎంఈఓ, పాఠశాలలకు సంబంధించిన సిబ్బంది ఎక్కడ కూడా విచారణ చేపట్టక వారికి కావలసిన పనులు కానిచ్చుకుంటున్నారని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతూ బడి వేళలో కూడా ఇష్టారాజ్యంగా చదువు చెబుతున్నారని, ప్రభుత్వము నాలుగు గంటల వరకు చదువు చెప్పాలని నిబంధన విధించిన కొన్ని పాఠశాలలు రాత్రి పది గంటల వరకు పిల్లలకు పాఠాలు చెబుతున్నారని, మళ్లీ ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు పిల్లలకు పాఠాలు చెబుతున్నారని 9 గంటలకు మళ్లీ పాఠశాలకు వెళ్తే సాయంత్రం ఏడు గంటల వరకు పాఠాలు చెప్పి మళ్లీ గంటలో పాఠశాలకు రావాలని 9, 10 తరగతి తరగతులు చదువుతున్న పిల్లలను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని, స్కూలుకి ఒక రోజు వెళ్లకుంటే కొడుతున్నారని, సమయానికి స్కూల్ ఫీజు కట్టకపోతే పిల్లల ముందు నిలుచో పెట్టి మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో ఆన్లైన్ తరగతులు నిర్వహించి ప్రభుత్వము ఫీజులను తగ్గించి తీసుకోవాలని చెప్పిన పాఠశాలల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు మొత్తం ఫీజులు కట్టించుకున్నారని, ప్రభుత్వము చెప్పే ఏ ఒక్క మాట కూడా ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వినకపోవడం చూస్తుంటే వీరికి ఎంఈఓ అండదండలు పుష్కలంగా ఉండడంతో ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకుంటూ, స్కూల్లో సమయపాలన లేకుండా స్కూల్లో నడుపుతూ ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాలలకు అనుమతులు లేకుండా నడుస్తున్నాయని వీరికి అండదండలు ఎంఈఓ ఉన్నాడా అని ప్రశ్నిస్తున్నారు. సమయానికి ఫీజు కట్టకపోతే పిల్లలను మానసికంగా హింసించడం సరైన పద్ధత కాదని తల్లిదండ్రులు సూచిస్తున్నారు. ప్రభుత్వము నిర్వహించే పరీక్షలు కాకుండా పాఠశాలలో ప్రతినెల పరీక్షలు నిర్వహించి ఫీజులు కట్టకపోతే ఫీజులు వసూలు చేస్తున్నారని ఉన్నతాధికారులు ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పాఠశాలలో ఫీజు బోర్డులు పెట్టాలని, తల్లితండ్రులతో కమిటీని వేయాలని, 20 శాతం పిల్లలకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వ నియమ నిబంధనలు ఉన్నా కూడా ఏ ఒక్క పాఠశాల కూడా ప్రభుత్వ నియమా నిబంధనలు పాటిస్తే లేరని, ఎంఈఓ అండదండలు చూసుకొని ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎలా ప్రవేశపెట్టిందో, విద్యను ఉచితంగా అందించే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ పాఠశాలలో కూడా పిల్లలకు ఆడుకోవడానికి ఆటస్థలం లేదని ఈ మధ్యకాలంలో చదువు తప్ప పిల్లలకు ఎలాంటి ఆటలు నిర్వహించలేరని సమయపాలన లేకుండా పిల్లలను మానసికంగా హింసిస్తున్నారని, ప్రభుత్వ సమయం ప్రకారం పాఠశాల నడవాలని అలా కాకుండా స్పెషల్ తరగతులంటూ నడిపే పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. పదవ తరగతి పిల్లల పై స్కూల్ యజమానులు ఒత్తిడి తెస్తున్నారని వారి ర్యాంకుల కోసం వారి స్కూల్ మెప్పుకోసం పిల్లలకు సమయపాల లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నారని, అలాంటి వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## అనుమతి లేని పాఠశాలలను రద్దు చేయరా.?

అనుమతి లేని పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఒక పాఠశాల పై అనుమతి తీసుకొని ఒకటి రెండు పాఠశాల నిర్వహిస్తున్న పాఠశాలల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాలకు అనుమతులు ఉంటే నోటీస్ బోర్డ్ పై పాఠశాలల అనుమతులను పెట్టాలని ఎవరికీ ఇంతవరకు అనుమతులు ఉన్నాయో అందరికీ తెలుస్తాయని కొంతమంది పదవ తరగతి వరకు వారి పాఠశాలలో చదువు చెప్పి వేరే పాఠశాలలో పరీక్షలు రాపిస్తున్నారని ఇలా ఎన్నో పాఠశాలలు ఉన్నాయని అలాంటి పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు

**కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేయాలనీ విజ్ఞప్తి**
**బోర్డు పరిధిలో ఉన్న సమస్యలపై ఇకముందు ఫోకస్**
**సికింద్రాబాద్ కంటోన్మెంట్ కి**
**సిఎం రేవంత్ రెడ్డి కి అవినాభావ సంబంధం**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో స్థానిక నేతల్లో కొత్త ఉత్సాహం నింపింది.పదేళ్లపాటు అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్న కాంగ్రెస్ నాయకులు బయటకు వచ్చి మంత్రులను ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కసరత్తు చేపట్టారు.డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్కను కంటోన్మెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు,టీ పీసీసీ జనరల్ సెక్రటరీ బొల్లి కిషన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.డిప్యూటీ సీఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి బేగంపేట ఎయిర్పోర్టుకు చేరుకున్న సందర్భంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువతో సత్కరించారు.ఒక వైపు పార్టీని బలోపేతం చేసేందుకు,మరో వైపు స్థానిక సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు.కంటోన్మెంట్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిఎం రేవంత్ రెడ్డి కి విడదీయరాని అనుబంధం మన్నారు.గతంలో మల్కాజిగిరి యంపీ గా ప్రాతినిధ్యం వహించి పలు సేవ కార్యక్రమాలు చేయడమే కాకుండా, యంపీ నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన విషయం గుర్తు చేశారు.భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని నేతలు వివరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ, కంటోన్మెంట్ ఇంచార్జ్ బొల్లి కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్, శ్యాంసంగ్ రాజు,బాల్ రాజ్, మురళి,అశ్రఫ్,సదానంద్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# క్షయను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదు



భూత్ పూర్ (ప్రశ్నన్యూస్) సమాజంలో క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలను అందించాలని మహబుబ్ నగర్ జిల్లా క్షయ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రఫీక్ ఆహ్మద్ పిలుపు నిచ్చారు. జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు నిర్వహించిన క్షయ నిర్ధారణ పరీక్షల క్యాంప్ లో పాల్గోన్న ఆయన మాట్లాడుతు క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం సంభవించే ప్రమాధం పొంచి ఉందని హెచ్చరించారు. క్షయ వ్యాధికి



అధునాతన చికిత్సలు అందుభాటులోకి వచ్చాయని వ్యాధిగ్రస్తులు భయపడాల్సిన అవసరం లేదని క్రమం తప్పక ఆరు నెలల పాటు మందులు వాడినచో వ్యాధినుండి పూర్తిగా స్వస్థత పొందవచ్చుని సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలతో బాధపడే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సమీప ఆరోగ్య కేంద్రాలలో అత్యుత్తమ శిక్షణ పొందిన సిబ్బంది పర్యవేక్షణలో వ్యాధినిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిని దాచుకోవద్దని, దీంతో ప్రాణాపాయం సంభవించే ప్రమాధం ఉందని హెచ్చరించారు. ఒకవేళ క్షయ వ్యాధి సోకినను భయపడకుండ వైద్యాధికారుల సలహాలు, సూచనల మేరకు చికిత్స చేయించుకొని పూర్తిస్తాయిలో స్వస్థత పొందవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. షభానా బేగం, డాక్టర్.సంతోష్ కుమార్, డాక్టర్.అరుణ, సీనియర్ టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్లు రాజు, సత్యం,రంజిత్, యాసీన్, సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్ వైజర్లు యం.బాల్ రాజ్, తిమ్మలు, ల్యాబ్ టెక్నిషియన్లు అరుణ, అనిల్, గోపాల్, పియండిటి కోఆర్డినేటర్. గోపాలక్రిష్ణ, టీబీ అలర్ట్ కోఆర్డినేటర్ వెంకట్, ఆశా కార్యకర్తలు. లక్ష్మి, ఉమా, తహేరా, హరిత తదితరులు పాల్గోన్నారు. ఈ క్యాంప్ కు 465 మంది హాజరు కాగా 12 మందికి సిబినాట్ పరీక్షలు చేయగా ఎక్స్ రే (వ్యాన్) ద్వార 165 మందికి, ఐసియంఅర్. ఎక్స్ రే ద్వార 275 ఎక్స్ రే లు తీసారని యం.బాల్ రాజ్ తెలిపారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.?ఎమ్మెల్యేలు కడియం,రాజాసింగ్

**- కొత్త ప్రభుత్వం కొన్నాలేనా.? కుట్రలా.? కూల్చి వేయాలన్న ఆలోచనా.?**
**- బీజేపీ, భారసాలో ప్రముఖులు మైకు దొరికితే చాలు త్వరలో మన ప్రభుత్వం రాబోతుందంటూ దంచుకొడుతూన్న ప్రసంగాలు**
**- ఎమ్మెల్యేల వ్యాఖ్యలపై డీజీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలు పదిమంది గుమిగూడితే చాలు కాంగ్రెస్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పట్టుమని పది రోజులు గడవకముందే పబ్లిక్ లో అసత్య ప్రచారాలకు తెరలేపుతూ భాజాపా, భారాసా వ్యాఖ్యలు వింటుంటే జోష్యం చెప్పినట్లుందని తెలంగాణ ప్రజలు గుసగుసలు పెడుతున్నారు.ఓ పక్క స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓ సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కూలిపోతుందంటూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారంగా మారాయి,ఆ తరువాత గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు, ఈ అంశానికి మరింత ఆజ్యం పోసినట్లు కనిపిస్తుంది.వీరి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తికి దారి తీయగా, ప్రతిపక్షాలు మాత్రం క్షణికానందాన్ని పొందుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే ఇటువంటి సంఘటనలు తెరమీదికి రావడంతో ఈ మూడు పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.పూర్తిస్థాయి మెజారిటీ సాధించిన కాంగ్రెస్ అధికారం చేపట్టగా, బిఆర్ఎస్ బిజెపి,ఎంఐఎం ఎమ్మెల్యేలను కలుపుకొని,మరికొద్ది మంది ఎమ్మెల్యేలను వలవేస్తే చాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని శ్రీహరి జోస్యం చెప్పారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలను అనుసరిస్తూ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు ఒకే విధంగా ఉండడంతో, నేనున్నానంటూ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి మాటలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.వీరి వ్యాఖ్యల వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ప్రభుత్వాన్ని కూల్చేందుకు వీరు కుట్రలు చేస్తున్నారా? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూల్చేందుకు పథకాలు రచిస్తున్నారా అన్న అనుమానం తలెత్తుతోంది ? మహారాష్ట్ర,గోవా రాష్ట్రాల్లో బిజెపి తారక మంత్రం వేసి ఆయా ప్రభుత్వాలను కూల్చి అనూహ్యంగా తెరమీదికి వచ్చి అధికారాన్ని చేజిక్కించుకున్న సంఘటనలు వేళ్లపై లెక్క పెట్టొచ్చు,ఆయా రాష్ట్రాల్లో బిజెపి చేసిన రాజకీయ ఎత్తుగడలతో అధికార దాహం తీర్చుకున్నారు.అదే విధానాన్ని కర్ణాటక,తెలంగాణలో కూడా అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు అందుకు నిలువెత్తు నిదర్శనం అని తెలుస్తోంది. 8 మంది ఎమ్మెల్యేలను గెలుచుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే టిఆర్ఎస్ ఎంఐఎం ల సహకారంతో పాటు మరికొద్ది మంది ఎమ్మెల్యేలను కూడగట్టుకోవాల్సిన అవసరం ఉంది,కానీ అంత సులువైన విషయం కాదని స్పష్టంగా తెలుస్తోంది.అదిగాక ఆస్పత్రి పాలైన మాజీ సీఎం కేసీఆర్ ఎత్తుగడలు వేసేందుకు ఆసుపత్రిలో చేరారా?లేదంటే అనారోగ్య కారణమా ? తాజాగా మాజీ సీఎం కేసీఆర్ ఆసుపత్రి నుండి విడుదల చేసిన వీడియోను చూస్తే నేను ప్రజల మధ్య ఉంటాను ప్రజల కోసం పనిచేస్తానండి చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి అని అర్థం కావడం లేదు ? బిజెపి బీఆర్ఎస్ తో పాటు ఎంఐఎం కలిసి పన్నిన పన్నాగంలో (కాంగ్రెస్) అధికారపార్టీ పంజరంలో చిక్కిన చిలక లాగా కానుందా? అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని గడియల్లోనే దొర గడీలను బద్దలు కొడుతూ... గత ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసిన విధానమును,తప్పిదాలను శ్వేత పత్ర రూపంలో విడుదల చేసి,వాస్తవాలను ప్రజలకు వెల్లడిస్తూ ప్రతిపక్షానికి గట్టి షాక్ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది.

### బిజెపి,బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై డీజీపీకి ఫిర్యాదు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టెందుకు బీజేపీ,బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.మాజీ మంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజా సింగ్ లు చేసిన వ్యాఖ్యల పై డీజీపీ రవి గుప్తకు ఫిర్యాదు చేశారు. భారసా,భాజపా రెండు ఒకటే అని,కాంగ్రెస్ ప్రభుత్వమును కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యంను అపహాస్యం చేసే ప్రయత్నం జరుగుతుందని వివరించారు. కడియం,పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ చేసిన వాఖ్యలు పై లోతుగా విచారణ చేపట్టి, నిజ నిజాలను వెలుగులోకి తీసుకురావాలని డీజీపీ రవి గుప్తాకు లేక ద్వారా ఫిర్యాదు చేశారు.

బీజేపీ ,బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని, సాధారణ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పిన వారిలో మార్పు రావడంలేదని ఎద్దేవ చేశారు. రాబోయే పంచాయితీ, ఎంపీ ఎన్నికల్లో కూడా తెలంగాణ ప్రజలు ప్రతిపక్షాలకు గట్టిగా బుద్ధి చెబుతారని జోష్యం చెప్పారు కాంగ్రెస్ నాయకులు.

# లంచాల అధికారి మెడలో నోట్ల దండ వేసిన గంగపుత్రులు

**- జిల్లా మత్స్యశాఖ ఏడీపై భగ్గుమన్న మత్స్యకారులు - లంచాలు అడిగేందుకు సిగ్గు పడాలంటున్న ఫిషర్ మెన్స్**

**- ప్రభుత్వం రూ.లక్షల జీతం ఇవ్వట్లేదా అని నిలదీత - వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న బాధితులు**







జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలోని మత్స్యశాఖలో లంచాలమయం నడుస్తోంది. అక్కడ అధికారుల చేతికి ముడుపులు అందితే గానీ పని జరగట్లేదు. జిల్లా ఫిషరీస్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. దీంతో అధికారులు కోటీశ్వరులు అవుతున్నారు. మత్స్యకారులు పేదలుగా మారుతున్నారు. జగిత్యాల మత్స్యశాఖ అధికారి లోలం దామోదర్ జిల్లాలో మత్స్యకారులను వేధిస్తున్నారు. డబ్బుకు కక్కుర్తిపడి ప్రభుత్వ పథకాలను నీరుగారుస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు. ఇలాంటి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. సభ్యత్వం కోసం ఒక్కో సభ్యుడు రూ. 1500 నుంచి 2000 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లంచాల అధికారికి డబ్బుల దండ వేసి నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని అనేక గ్రామాల్లో హైకోర్ట్ ఆదేశాలు అమల్లో ఉన్నా మత్స్యశాఖ అధికారులు వాటిని భేఖాతరు చేస్తున్నారు. కార్యాలయంలో పని జరగాలంటే కచ్చితంగా లంచం ఇవ్వాల్సిందేనని ప్రభుత్వ అధికారులు డిమాండ్ చేస్తుండటంపై మత్సుకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**లంచాలు ఎందుకంటే చంపుతామంటున్నారు..**

అయితే లంచాలు అడిగితే వారించిన జిల్లా మత్స్యకార సొసైటీ జిల్లా అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్ గంగపుత్రను సదరు అధికారి లోలం దామోదర్ బెదిరింపులకు గురిచేస్తున్నారని మత్స్యకారులు మండిపడుతున్నారు. తనను పోలీసులకు, ఏసీబీకి పట్టిస్తే, మత్స్యకారుల ప్రాణాలు తీస్తానని, అంతు చూస్తానని, తనకు ప్రభుత్వం అండ ఉందని, రాజకీయంగా ఏదైనా చేస్తానని ఏడీ తమను బెదిరింపులకు గురిచేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే లంచాల అధికారిని సస్పెండ్ చేయాలని కోరుతున్నారు.

కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ ఎల్ల శ్రీనివాస్, కల్వకోట మత్స్యకారులు, మంగేలా మత్స్యకారులు, వెల్గటూర్ మత్స్యకారులు గుమ్మల వెంకటేష్ గంగపుత్ర, జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం నాయకులు, యువజన సంఘం అధ్యక్షులు పల్లికొండ రవి వర్మ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గంలో

# అక్రమ నిర్మాణాల జోరు

**- కూల్చివేసిన తర్వాత మరో అంతస్తు నిర్మాణం - సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో రాజమేలుతున్న అవినీతి అక్రమాలు**

**- నోటీసులు ఇచ్చేది లేదు, చర్యలు తీసుకునేది లేదు, అన్ని మామూళ్లే- అధికారులకు లంచాలు ఇస్తే నిబంధనలు జాంతానై**



సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతికి కేంద్ర బిందువుగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచి పోషించిన అక్రమ అధికారులు వాళ్ళ అవినీతిని మరవలేక పోతున్నారు. అందులో భాగంగానే సీతాఫల్మండిలోని పోస్ట్ ఆఫీస్ వీధిలో అక్రమ నిర్మాణానికి అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారు. రెండంతస్తులకు అనుమతి తీసుకుని ఐదు అంతస్తుల నిర్మాణం చేసిన పట్టింపు లేదు.

### లక్షలలో లంచాలు వసూల్..

మున్సిపల్ నియమనిబంధనల ప్రకారం 2 అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా 5 అంతస్తుల నిర్మాణం చేశారు నిర్మాణదారుడు. దీనితో స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై పత్రికలలో వరుస కథనాలు రావడంతో సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకున్నందుకేమో నిజాయితీగా రెండు గోడలను కూల్చివేసి మమ అనిపించేశారు. తూతూ మంత్రంగా కూల్చివేసారని స్థానికులు మండపడడంతో అధికారులు అసలు పట్టించుకోలేదు. ఇంకేముంది అధికారులు ఇంకా భారీ మొత్తంలో ఈ అక్రమ నిర్మాణ దారుల నుండి లంచాలు తీసుకొని మరొక అంతస్తులు వేయించడం కోసమెరుపు అంటే ఈ అక్రమ నిర్మాణంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులకు ఎన్ని లక్షల వరకు లంచాలు అందాయో పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ చేపించాలని స్థానికులు కోరుతున్నారు.



### లంచాలు ఇస్తే నిబంధనలు పట్టించుకోరా.?

సికింద్రాబాద్ నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు గత 10 సంవత్సరాల నుండి రాజమేలుతున్నాయి. అక్రమ నిర్మాణాల వెనక ప్రజాప్రతినిధులు ఉండడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ఇక స్థానిక కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాలే తమ సంపాదనగా మలుచుకుని బినామీ పేర్లతో ఇన్నోవా కార్లు మైంటైన్ చేయడం ఇక్కడ ప్రత్యేకత అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన తర్వాత కూడా అక్రమ నిర్మాణ దారుడు మరో అంతస్తుకు స్లాబు వేయడం చూస్తుంటే లంచాల అవతారం ఎంత దర్జాగా సాగుతుందో జిహెచ్ఎంసి కమిషనర్ కె తెలియాలి. ఏసీపీ కనుసైగల్లోనే ఈ అక్రమ నిర్మాణాల దందా సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక చైన్ మెన్ లు ఉండి కూడా ఉపయోగం లేదని వాళ్ల పర్యవేక్షణ కొరవబడిందా.? లేక లంచాలతో వాళ్ళ నోర్లు మూసుకుపోతున్నాయ అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఇదే పరిస్థితి నెలకొన్నదని దీనిపై జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైన కమిషనర్ స్పందిస్తారో లేక ఈ అవినీతి మాకు కామన్ అని వదిలేస్తారో వేచి చూడాలి.

## గ్రేటర్ పరిధిలో

# ముగ్గురు పోలీస్ కమిషనర్ల బదిలీ

**- డీజీ ఆఫీస్‌కు స్టీఫెన్ రవీంద్ర అటాచ్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పోలీస్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. కీలకమైన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సైబరాబాద్ సీపీగా అవినాశ్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్‌బాబును నియమించింది. హైదరాబాద్ పాత సీపీ సందీప్ శాండిల్యను నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్‌గా బదిలీ చేసింది. ఇప్పటి వరకూ సైబరాబాద్ సీపీగా ఉన్న స్టీఫెన్ రవీంద్ర , రాచకొండ సీపీగా ఉన్న దేవేంద్ర సింగ్ చౌహాన్‌లను డీజీపీ ఆఫీస్‌కు ఎటాచ్ చేశారు. నిజానికి హైదరాబాద్ సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను ఎన్నికల కోడ్ ప్రారంభమయ్యాక ఈసీ బదిలీ చేసింది. ఆయన స్థానంలో సందీప్ శాండిల్యను నియమించారు. ఇప్పుడు ఆయనకు నార్కోటిక్ బ్యూరో డైరక్టర్ గా బదిలీ ఆదేశాలు అందాయి. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ విషయంలో పూర్తి స్థాయిలో కట్టడి చర్యలు తీసుకోవాలనుకుంటున్నందున సందీప్ శాండిల్యకు కీలకమైన బాధ్యతలే వచ్చాయని భావిస్తున్నారు. ఏదైనా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికార యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసుకుంటారు. గత ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న పోస్టుల్లో ఉన్న వారిని లూప్ లైన్ కు పంపి అప్పటి వరకూ లూప్ లైన్ లో ఉన్న వారికి ప్రాధాన్య పోస్టులు ఇస్తూంటారు. ఎందుకంటే.. గత ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్నా అప్పటి వరకూ ప్రభుత్వంలో ఉన్న వారికి సన్నిహితులని భావిస్తారు. అంతే కాదు ఎన్నికల సమయంలోనూ వారే విధులు నిర్వహించి ఉంటారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని గతంలో కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ముఖ్యంగా సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో ఆయనను సైబారాబాద్ కమిషనర్ నుంచి తప్పించి డీజీపీ ఆఫీస్‌కు ఎటాచ్ చేశారు. ఆయనకు ఏదైనా ప్రాధాన్యమైన పోస్టింగ్ లభిస్తుందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఐఏఎస్ అధికారులను కూడా భారీగా బదిలీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి వరుసగా సమీక్షలు చేస్తున్నారు. తొలి రోజు విద్యుత్ పై చేశారు. ఆ తర్వాత ఆర్థిక శాఖపై ఇలా వరుసగా చేస్తూ పోతున్నారు. సోమవారం డ్రగ్స్ నియంత్రణపైనా చేశారు. ఆయన దూకుడుగా పని చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. కానీ తాను చేసే సమీక్షలు చేయాలనుకుంటున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే ఆఫీసే సీఎంవో. ఆ సీఎంవో క్రియాశీలకంగా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై యుద్ధప్రాతిపదికన పర్యవేక్షణ చేయవచ్చు. ఈ విషయాన్ని సీఎం గుర్తించడం లేదా అన్నది అధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికీ సీఎంవోలో కానీ పోలీసు వర్గాల్లో కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన అధికారులే కీలక పదవుల్లో ఉన్నారని చర్చ జరుగుతోంది. హోంశాఖను కూడా తన వద్దనే పెట్టుకున్న రేవంత్ రెడ్డి ఆ శాఖ ప్రక్షాళన విషయంలో దూకుడుగా వ్యవహరించడం లేదని భావిస్తున్నారు. అయితే అన్నీ ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి బదిలీలు చేపడుతున్నారు. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారన్న ఒక్క కారణంగానే బదిలీ లు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వ కీలక అధికారులు చెబుతున్నారు.

# లిక్కర్ మాఫియా పై సీఎం రేవంత్ ఉక్కుపాదం

**తెలంగాణలో లక్ష బెల్టు షాపులు మూసివేత**

**కాంగ్రెస్ పాలన అవినీతి అక్రమార్కులకు గడ్డు కాలమేనా.?**

**యువత చిన్నారుల భవిష్యత్ కోసం సీఎం కఠిన నిర్ణయాలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డ్రగ్స్ చెలామణి పై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు సూచించారు. మరోవైపు బెల్ట్ షాపులు మూసివేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా గ్రామాల్లోని బెల్ట్ షాపుల కారణంగా యువత, చిన్నారులు మద్యానికి బానిస అవుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్ష కు పైనే ఉన్న బెల్ట్ షాపులను నిషేధించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ముందు బెల్ట్ షాపుల లెక్క తేల్చి, వాటి వల్ల దుష్పరిణామాలు లేకుండా చేసేందుకు గ్రామాల్లోని ఈ లిక్కర్ దందాను బంద్ చేపించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బెల్టు షాపులను మూసివేస్తామని ఆ పార్టీ నేతలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలు నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని బెల్టు షాపులపై ఉన్నతాధికారులు రిపోర్ట్ రూపొందించాలి. రాష్ట్రంలో 2,620 వైన్స్ షాపులు ఉన్నాయి. తెలంగాణలో మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్కో గ్రామంలో 5 నుంచి 10 వరకు బెల్ట్ షాపులున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉంటాయి. పలుచోట్ల ఈ బెల్ట్ షాపుల్లో 24 గంటలు మద్యం విక్రయాలు జరుగుతాయి. వీటి కారణంగా యువతతో పాటు విద్యార్థులు చెడు మద్యానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకునే ఛాన్స్ ఉంది. మరోవైపు బెల్ట్ షాపుల వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గుతుంది. బెల్టు షాపులు క్లోజ్ చేసేలా వాటిపై ఉక్కుపాదం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టింది.

**డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపండి**

**- సీఎం రేవంత్ రెడ్డి**

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల చెలామణి, వినియోగంపై ఉక్కుపాదం వేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. నార్కోటిక్స్ కంట్రోల్ అంశంపై డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సోమవారం సమీక్ష జరిపారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవీ గుప్తా, ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో కు పూర్తి స్థాయి డైరెక్టర్ ను నియమించడంతో పాటు ఆ విభాగం బలోపేతం చేయాలని సూచించారు. ఈ విభాగానికి కావాల్సిన నిధులు, వనరులు ఇతర సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలను విక్రయించే, చెలామణి నిరోధానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. రాష్ట్రంలోని గ్రే హౌండ్స్, ఆక్టోపస్ తరహాలో టీ.ఎస్.నాబ్ ను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ, ఔషధ నియంత్రణా మండలి, పోలీస్ శాఖకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## సీనియర్ సిటిజేన్లకు అభినందనలు

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**



**జగిత్యాల** జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా లో 80 సంవత్సరాలు పై బడిన సీనియర్ సిటిజెన్లకు ఇంటి నుంచే ఓటేసేందుకు ఏర్పాట్లు చేయగా దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించు కోవడాన్ని అభినందిస్తున్నామని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. కలెక్టరేట్ లో కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి సీనియర్ సిటిజేన్స్ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సీనియర్ సిటిజేన్స్ ఓటర్లకి అవగాహన కల్పించిన అస్సోసియేషన్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ నడవలేని,అనారోగ్యంతో బాధ పడుతున్న 80 ఏళ్ళ వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన,పోలింగ్ రోజు వృద్ధులకు వీల్ చైర్ తో పాటు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించడం పట్ల తమ అస్సోసియేషన్ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, ఉపాధ్యక్షుడు,ఎం.డి.యాకూబ్,జగిత్యాల పట్టణ ప్రతినిధులు ఎం.డి.ఎక్బాల్,యాకూబ్ హుస్సేన్, సతీశ్ రాజు,మానాల కిషన్,జిల్లా,డివిజన్,పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫారమ్ 7 తప్పని తేలితే క్రిమినల్ కేసులు తప్పవు



**తిరుపతి** ఓటు తొలగింపు కోసం తప్పుడు సమాచారంతో ఫారం -7 అందించిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ -2024 పై చేపడుతున్న చర్యలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తప్పుగా ఫారమ్ -7 ఓటు తొలగింపుకు ఆన్ ద్వారా దరఖాస్తు చేస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు 31 ఆర్ పి యాక్ట్ మేరకు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఎ మొబైల్ / కంప్యూటర్ నుండి తప్పుడు దరఖాస్తు సమర్పించారో ఐ పి అడ్రస్ ఆధారంగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి పోలీస్ వ్యవస్థ సిద్ధంగా వుందని అన్నారు. ఫారమ్ -7 క్షేత్ర స్థాయి పరిశీలనలో తప్పుగా తేలిన వారిపై సంబంధిత ఆర్. ఓ. లు వెంటనే పోలీస్ శాఖకు అప్పగించాలని సూచించారు. ఈ నెల 9 నాటికి అన్నిరకాల దరఖాస్తులు 4,11,164 అందాయని 2,348 మాత్రమే పరిశీలించాల్సి వుందని ఫైనల్ రోల్ ప్రకటన సమయానికి పూర్తిచేస్తామని సూచించారు. ఫారం- 6 -1477, ఫారం -7 -246 , ఫారం -8 , 607 మాత్రమే క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉందని వివరించారు. నియోజకవర్గస్థాయిలో జరిగే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయా నియోజకవర్గానికి సంబంధించిన పూర్తి వివరాలను వారికి అందించాల్సి ఉంటుందని ఆర్ ఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో బిజెపి- పురుషోత్తం నాయుడు, టిడిపి సుధా రెడ్డి, సిపిఐ నాగరాజు, వై ఎస్ ఆర్ సి పి చంద్రమౌళి, బి ఎస్ పి పార్టీ ప్రతినిధి, నగరపాలక కమిషనర్ హరిత, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీఒ లు మరియు ఆర్ ఓ లు నిశాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్రముని, తహసిల్దార్ లు శిరీష , డి సెక్షన్ సూపరిన్ టెన్ డెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి

**న్యూఢిల్లీ :** తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, అందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇస్తామని...అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏపీని ఆదుకోవాలన్న లక్ష్యంతోనే పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక స్పెషల్ స్టేటస్ హామీ ఇచ్చారని అన్నారు. విభజన వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో పర్యటిస్తున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్‌కు వెళ్లారు. అక్కడ పలు బ్లాక్‌లను మంత్రి పరిశీలించారు. ఉమ్మడి ఏపీ భవన్ ఆస్తుల వివరాలు, రాష్ట్ర వాటాను అధికారులు మ్యాప్ ద్వారా ఆయనకు వివరించారు. ఆ తర్వాత తెలంగాణ భవన్ నిర్మాణ స్థలాన్ని కోమటిరెడ్డి పరిశీలించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ పనులు చేపట్టాలనుకుంటున్నట్లు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఏపీ భవన్‌కు చెందిన ఆస్తులను పరిశీలించామన్నఆయన. తెలంగాణ భవన్ నిర్మాణ వివరాలను సీఎంకు వివరిస్తానన్నారు. ఇప్పటికే నిర్మాణం ఆలస్యమైందన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాంటి వివాదం లేదని స్పష్టం చేశారు. త్వరలో రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభిస్తామన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నేషనల్ హైవేస్ అథారిటీ ఛైర్మన్‌ను కలిసి చర్చిస్తానన్న ఆయన, గత ప్రభుత్వం రూ. 300 కోట్ల విషయంలో ప్రాజెక్టు ముందుకు వెళ్లకుండా చేసిందన్నారు. రూ. 20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టు పూర్తిగా కేంద్రం భరిస్తోందన్న కోమటిరెడ్డి, యుటిలిటీ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కోరిందన్నారు. గత ముఖ్యమంత్రి రూ. 300 కోట్లు ఇవ్వలేమని లేఖ రాయడంతోనే పనులు ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. 340 కి.మీ పొడవైన రీజనల్ రింగ్ రోడ్ తెలంగాణకే మణిహారం అని, సగం తెలంగాణ రాష్ట్రం దీని కింద కవర్ అవుతుందన్నారు. దేశంలో మరెక్కడా ఇంత పెద్ద రింగ్ రోడ్డు ప్రాజెక్టు లేదన్నారు కోమటిరెడ్డి. ముఖ్యమంత్రితో చర్చించి యుటిలిటీ ఖర్చులు భరిస్తామంటూ కేంద్రానికి లేఖ రాయిస్తానన్నారు. నెల రోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చూస్తామని, రూ. 60 కోట్లకు ఒక టెండర్ చొప్పున బిట్లుగా పనిని విభజించి త్వరగా పూర్తయ్యేలా చూస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నల్గొండ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఆయన ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేశారు. 1999, 2004, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. నల్గొండ స్థానం నుంచి వరసగా 3 సార్లు విజయం సాధించిన తొలి సభ్యుడిగా పేరు సంపాదించుకున్నారు. వైఎస్, రోశయ్య మంత్రి వర్గాలలో ఐటీ, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిగా పని చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి వర్గంలో మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖల మంత్రిగా పని చేసిన ఆయన, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2011 అక్టోబరు 5న మంత్రి పదవికి రాజీనామా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 4500 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2022 ఏప్రిల్ 10న శాసనసభ ఎన్నికల స్టార్ క్యాంపెనర్‌గా నియామకం అయ్యారు. 2023 సెప్టెంబర్ 20న కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో స్థానం సంపాదించారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నుంచి పోటీ చేసి విజయం సాధించి...మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# అనుమతి లేకుండా షెడ్డు నిర్మాణం


**- ఫిర్యాదు చేసిన స్పందించని మున్సిపల్ కమిషనర్**

**- ఆర్.టి.ఐ లకు సమాధానాలు ఇవ్వని అధికారులు**

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్)**



పిర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని అవినీతి అక్రమాలకు కొదవ లేకుండా పోయింది. ప్రభుత్వం మారిన మున్సిపల్ శాఖ అధికారులు మాత్రం లంచాల మత్తు నుండి బయటకు రాలేకపోతున్నారు. అందులో భాగంగా ఈ అక్రమ షెడ్డును చూస్తూ స్థానికుల ముక్కున వేలేసుకుంటున్నారు. ఓ రాజకీయ నాయకుని అండదండతో వైన్స్ కోసం ఈ అక్రమ షెడ్ నిర్మాణం చేస్తున్నారని స్థానికుల మండిపడుతున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని కమిషనర్ అక్రమ మార్గంలో తనవైపు మలుపుకోవడం సహజంగా మారిందని ఇలాంటి అక్రమ షెడ్లను ప్రోత్సహించే అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు మండిపడుతున్నారు. ఆర్టిఐ లో స్థానికులు సమాచారం కోరిన మున్సిపల్ అధికారులు ఇవ్వకపోవడం వాళ్ళ అవినీతికి నిదర్శనంగా మారిందని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతిలో మున్సిపల్ శాఖ మునిగిపోయిందని ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


VOICES FOR LEGAL RIGHTS OF TELANGANA SOCIETY

APPLICATION UNDER RIGHT TO INFORMATION ACT 2005

PUBLIC INFORMATION OFFICER

## గుంటూరు వైసీపిలో ఆగని రగడ

**గుంటూరు :** గుంటూరు వైఎస్ఆర్‌సీపీలో ఇన్‌ఛార్జ్‌ల మార్పు రగడ ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. అప్పటి వరకు ఉన్న వాళ్లను పీకేసి అనూహ్యంగా కొత్తవారి పేర్లు తెరపైకి రావడంతో అసంతృప్తి జ్వాల రగులుతూనే ఉంది. కీలకమైన నేతలు పెద్ద నిర్ణయాలు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు చూసిన తర్వాత వైఎస్ఆర్‌సీపీ అధినేత ఆలోచనలు పూర్తిగా మారిపోయినట్టు కనిపిస్తోంది. సిట్టింగ్‌లను దాదాపు మార్చేయాలన్న ప్లాన్‌తో ఉన్నట్టు సమాచారం. అందుకే ముందుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొదలు పెట్టారు. అక్కడ ఏకంగా 11 మంది ఇన్‌ఛార్జ్‌లను మార్చేశారు. మార్చిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వివరాలు:ప్రత్తిపాడు - బాలసాని కిరణ్ కుమార్కొండెపి - ఆదిమూలపు సురేష్‌వేమూరు - వరికూటి అశోక్ బాబుతాడికొండ - మేకతోటి సుచరితసంతనూతలపాడు - మేరుగు నాగార్జునచిలకలూరిపేట - మల్లెల రాజేశ్ నాయుడుగుంటూరు పశ్చిమ - విడదల రజనీఅద్దంకి - పాణెం హనిమిరెడ్డిమంగళగిరి - గంజి చిరంజీవిరేపల్లె - ఈవూరు గణేష్‌గాజువాక - వరికూటి రామచంద్రరావుఈ మార్పుతో ఇప్పటికే అక్కడ ఇన్‌ఛార్జ్‌లుగా ఉన్న వాళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీకి, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు అదే బాటలో మరికొందరు సీనియర్లు ఉన్నట్టు సమాచారం. వారంతా వేర్వేరు పార్టీలతో టచ్‌లోకి వెళ్లాలని తెలుస్తోంది. వారిలో ముందు వరసలో డొక్కా మాణిక్యవరప్రసాద్ ఉన్నట్టు తెలుస్తోంది. జగన్ తీసుకున్న నిర్ణయంతో విభేదించిన ఆయన తన దారి తాను చూసుకుంటానని అంటున్నారట.

ఇప్పటికే తన అనుచరులతో చర్చలు కూడా జరిపినట్టు తెలుస్తోంది. టీడీపీ నుంచి వెళ్లిన ఆయన మరోసారి సైకిల్ ఎక్కే పరిస్థితి లేదని అంటున్నారు. అదే టైంలో ఆ పార్టీతో పొత్తులో ఉన్న జనసేన వైపునకు చూడాలేని పరిస్థితి ఉందని అంటున్నారు. ఆయనకు ఇప్పుడు ఉన్న ఏకైక ఆప్షన్ బీజేపీ మాత్రమే అంటున్నారు. ఇప్పటికే ముఖ్యనేతలతో ఆయన మంతనాలు జరుపుతున్నారని టాక్ నడుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో కీలక నిర్ణయం ఆయన నుంచి వస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో కీలక నేత మద్దాలి గిరి కూడా వైసీపీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయంపై అసహనంతో ఉన్నారు. 2019 ఎన్నికల్లో గుంటూరు వెస్ట్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన మద్దాలి గిరి నెలల వ్యవధిలోనే వైసీపీకి మద్దతు ప్రకటించారు. అప్పటి నుంచి ఆ పార్టీ నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇప్పుడు సడెన్‌గా ఆ నియోజకవర్గం నుంచి విడుదల రజినీకి ఛాన్స్ ఇవ్వడంతో లెక్కలు మారిపోతున్నాయి. కచ్చితంగా తాను పోటీలో ఉంటాననంటున్నారాయన. తనకు అన్యాయం జరిగిందని వాపోతున్నారు. ఈ వారంలో ఒకట్రెండు జిల్లాలకు చెందిన జాబితాను కూడా వైసీపీ రిలీజ్ చేసే అవకాశం ఉంది. అనంతరం ఇంకా ఎన్ని పరిణామాలు చూడాల్సి ఉంటుందో అన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో మొదలైంది.

## కాంగ్రెస్ అవినీతి బయిటకు వస్తోంది

**న్యూఢిల్లీ :** ఒడిశాకు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇంట్లో నోట్ల గుట్టలు బయటపడటం జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఒడిశా, జార్ఖండ్, కోల్‌కతాలో లిక్కర్ వ్యాపారం చేసే కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన ఆస్తులపై ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించింది. గత నాలుగు రోజుల నుంచి డబ్బులను లెక్కించిన ఐటీ అధికారులు రికార్డు స్థాయిలో రూ.353 కోట్ల నగదు, 3 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. జార్ఖండ్, ఒడిశా, కోల్‌కతాలో ఎంపీకి చెందిన ఆస్తులపై ఏకకాలంలో దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు పెద్ద మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు. ఓ ఎంపీ దగ్గర ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. అయితే, ఎంపీని టార్గెట్‌గా చేసుకుని కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రధాని మోదీ దగ్గర నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు అందరూ.. ఈ అంశంపై స్పందిస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ.350 కోట్ల నల్లధనం, సుమారు 3 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం మరోసారి కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. జనాదరణ పొందిన 'మనీ హీస్ట్' క్రైమ్ సిరీస్ డ్రామాను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ కాంగ్రెస్ 70 ఏళ్లుగా దేశాన్ని దోచుకుంటోందంటూ విమర్శించారు. "భారతదేశంలో, 'మనీ హీస్ట్' ఫిక్షన్ ఎవరికి అవసరం.. 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పురాణగాథలు.. లెక్కింపులో ఉన్న దోపిడీలు ఇవే".. అంటూ పీఎం మోదీ ఎక్స్‌లో పోస్ట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజంట్ మనీ హీస్ట్.. అనే క్యాప్షన్‌తో బీజేపీ షేర్ చేసిన వీడియోను ప్రధాని మోదీ షేర్ చేశారు.ఒడిషాకు కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహుకు సంబంధించిన ఆస్తులపై దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు రికార్డు స్థాయిలో రూ.353 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. దేశంలోని ఏ దర్యాప్తు సంస్థ కూడా ఇంత వరకు ఇంత పెద్దమొత్తంలో నగదును స్వాధీనం చేసుకోలేదని.. ఇదే అత్యధికమని అధికారులు పేర్కొన్నారు. నగదు స్వాధీనం తరువాత.. ఒడిశాలో అధికార పార్టీ బిజూ జనతా దళ్ (బిజెడి), బిజెపి, కాంగ్రెస్ మధ్య రాజకీయాలు వేడెక్కాయి.గత రెండు దశాబ్దాలుగా ఒడిశాలో దేశీ మద్యం వ్యాపారాన్ని చేపట్టేందుకు సాహు సోదరులకు బిజెడి ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చిందని ఒడిశాలోని ప్రతిపక్ష బిజెపి ఆరోపించింది. కాషాయ పార్టీ జాతీయ నాయకత్వం కాంగ్రెస్‌ను ప్రశ్నించగా, రాష్ట్రంలోని బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని బిజెడి బిజెపిపై మండిపడుతోంది. అంతేకాకుండా.. జాతీయ స్థాయిలో ఎంపీ అవినీతి కేంద్రంగా రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి..

**- అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా**

**విజయనగరం** అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఎన్నికల అప్పుడు ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించిందని ఆరోపించారు. అంగన్వాడీలకు 15 వేల రూపాయలు జీతాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలుమార్లు నిరసన చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇది ప్రజా ఉద్యమంగా మారిందని, తక్షణం స్పందించకపోతే నిరసనలు మరింత ఉధృతం చేస్తామన్నారు.

## 2023 రివ్యూ...ఇస్రో..ఘనం

**శ్రీ హరికోట :** భారత్ చేస్తున్న ప్రయోగాలను చూసి అప్పటికే అంతరిక్ష ప్రయోగాల్లో సక్సెస్ గా నిలిచిన దేశాలు అపహాస్యం చేశాయి. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రపంచ దేశాలు ముక్కున వేలేసుకునేలా అత్యంత క్లిష్టమైన, కీలక ప్రయోగాల్లో ఇస్రో తన సత్తా చాటింది.అంతరిక్ష ప్రయోగాలకు శ్రీకారం చుట్టిన భారత ప్రభుత్వం 1969లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)ను ఏర్పాటు చేసింది. మొదట్లో తలపెట్టిన ప్రయోగాల్లో విజయాల కంటే అపజయాలే ఎక్కువ. భారత్ చేస్తున్న ప్రయోగాలను చూసి అప్పటికే అంతరిక్ష ప్రయోగాల్లో సక్సెస్ గా నిలిచిన దేశాలు అపహాస్యం చేశాయి. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రపంచ దేశాలు ముక్కున వేలేసుకునేలా అత్యంత క్లిష్టమైన, కీలక ప్రయోగాల్లో ఇస్రో తన సత్తా చాటింది. చంద్రుడి దక్షిణ ఉపరితలంపై ల్యాండింగ్ అనేది ఇప్పటి వరకు ఎవరికి సాధ్యపడలేదు. అలాంటి చోట ఇస్రో గ్రాండ్ విక్టరీ కొట్టింది. అయితే ఇదంతా ఒక్క సారిగా సాధ్యపడలేదు. అంచలంచెలుగా ఒక్కో లోపాన్ని అధిగమించి విజయాల వైపు దూసుకెళుతోంది. అందులో 2023 ఇస్రోకి బాగా కలిసొచ్చిన ఏడాదిగా చెప్పాలి.ఇస్రో ఇటీవల ప్రయోగాల సంఖ్య బాగా పెంచింది. ఇస్రో ఆవిర్భవించిన తొలినాళ్ళలో ఏడాదికి ఒకటి లేదా రెండు ప్రయోగాలు మాత్రమే జరిగేవి. ప్రయోగాల సంఖ్య కంటే.. విజయాలే ముఖ్యమనే భావనలో ఆచి తూచి ప్రయోగాలు చేపట్టేదీ ఇస్రో. గత ఐదేళ్లుగా ఏడాదికి 12 ప్రయోగాలు తక్కువ కాకుండా ఉండేలా క్యాలెండర్‌ను సిద్ధం చేసుకుని లక్ష్యం దిశగా వెళుతోంది. అయితే కోవిడ్ కారణంగా రెండేళ్లు ఇస్రో లక్ష్యాలను పూర్తిగా ఇబ్బంది పెట్టింది. 2020, 2021 లో ప్రయోగాలపై తీవ్ర ప్రభావం చూపింది. 2020 లో కేవలం రెండు ప్రయోగాలు మాత్రమే జరిగాయి. ఇక, 2021లో కూడా టార్గెట్ ఎక్కువగానే ఉన్నా అతి కష్టం మీద రెండు ప్రయోగాలను చేపట్టగలిగింది ఇస్రో. లఇక. 2022లో ఐదు ప్రయోగాలు చేపట్టి విదేశాలకు సంబంధించిన ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి తన సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసేలా చేసింది.2023 లో ప్రయోగాల సంఖ్యతో పాటు రికార్డులు సైతం తన ఖాతాలో వేసుకుంది ఇస్రో. చంద్రయాన్ -1 తో చంద్రుడిపై నీటి జాడని కనుగొన్న ఇస్రో. చంద్రయాన్ 2 పాక్షిక విజయంతో అనుకున్న లక్ష్యాన్ని అందుకోలేక పోయింది. ఆ కొరతను 2023 తీర్చింది.
చంద్రుడి ఉపరితలంపై అది కూడా దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాడర్ ల్యాండింగ్ విజయవంతం చేయడంతో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు ఆసక్తిగా చూసేలా చేసింది ఇస్రో. ఇప్పటి వరకు రష్యా, జపాన్, అమెరికా లాంటి దేశాలు చంద్రుడిపై ప్రయోగాలు చేపట్టినా, దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్ చేయలేక పోయాయి. అలాంటి చోట ల్యాండింగ్ కావడం అక్కడి విశేషాలను ప్రపంచానికి తెలియజెప్పడంలో ఇస్రో సక్సెస్ కొట్టింది.ఇక, చిన్న ఉపగ్రహాలను నింగిలోకి తక్కువ ఖర్చుతో పంపేందుకు ఇస్రో సరికొత్త వాహక నౌక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) రూపొందించింది. 2022 లోనే దీన్ని ప్రయోగించిన అనుకున్నంతగా సక్సెస్ కాలేదు. 2023 ఫిబ్రవరిలో లోపాలను సవరించి విజయవంతం చేసింది. ఇక చంద్రయాన్ 3 జరిగిన నెలల వ్యవధిలోనే సూర్యుడిపై ప్రయోగం కోసం ఆదిత్య ఎల్ 1 ప్రయోగం చేపట్టింది. ప్రస్తుతం నిర్దేశిత గమ్యం దిశగా ఆదిత్య ప్రయాణం కొనసాగుతోంది. ఇలా 2023 లో మొత్తం 8 ప్రయోగాలను చేపట్టింది ఇస్రో. ఆరు దశాబ్దాల ఇస్రో ప్రయాణంలో 2023 కీలకమనే చెప్పాలి.

## బయట పడిన నరరూప రాక్షసుడి కథ

**మహబూబ్ నగర్:** ఎట్టకేలకు ఓ నరరూప రాక్షసుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాంత్రిక పూజల పేరుతో ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 11మందిని పొట్టనబెట్టుకున్నాడు దుర్మార్గుడు. అత్యంత దారుణమైన ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. నర హంతకుడిని అరెస్టు చేసిన పోలీసులు.. గద్వాల జోన్ డీఐజి ఎల్ఎస్ చౌహాన్ సమక్షంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు.మంత్రాలు, మాయలు చేసి గుప్తనిధులను వెలికితీస్తానంటూ అమాయకులను మోసం చేయడం, ఎవరైనా ఎదురు తిరిగితే మట్టుబెట్టడం, ఇలా ఇప్పటివరకు ఏకంగా 11 మందిని పొట్టన పెట్టుకున్న ఆ సీరియల్ కిల్లర్. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీరియల్ కిల్లర్ సత్యనారాయణ యాదవ్ అమాయకులైన ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకున్నాడు. తన మంత్రశక్తితో గుప్త నిధులను వెలికితీస్తానని నమ్మబలికాడు. తనకు పరిచయమైన వారిని నమ్మించి, వారి పేరిట ఉన్న భూములు, ఆస్తిపాస్తులను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటాడు. ఎవరైనా తిరగబడితే గుట్టుచప్పుడు కాకుండా హత్యకు తెగబడతాడు. తీర్థం పేరుతో నోటిలో యాసిడ్ పోసి చంపేవాడు. ఇలాగే ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక వ్యక్తిని చంపగా, ఆ కేసు విచారిస్తుండగా పోలీసులకు ఈ కిల్లర్ సత్యం అఘాయిత్యాలు వెలుగులోకి వచ్చాయి..ఒక హత్య కేసుతో ఈ తాంత్రికుడి డొంక అంతా కదిలింది. 11 మందిని?పొట్టన పెట్టుకున్న ఆ సీరియల్ కిల్లర్‌ని ఎట్టకేలక అరెస్ట్ చేశారు పోలీసులు. సత్యనారాయణ ఇప్పటి వరకు 7 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతడి నుంచి పాయిజన్ బాటిట్స్, బాధితుల ఫోన్లు, 10 సిమ్‌కార్డులు సీజ్ చేశారు. 2020 నుంచి వరుస హత్యలకు పాల్పడుతున్నాడు సత్యనారాయణ. ఈ సీరియల్ కిల్లర్ హత్యల గురించి మరింత లోతుగా విచారిస్తున్నామని గద్వాల జోన్ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంద్రానగర్ కాలనీకి చెందిన రామటి సత్యనారాయణ యాదవ్ అనే నిందితుడిని అరెస్టు చేశాం. నిందితుడి నుంచి విషపదార్థాలు, ఎలక్ట్రికల్ డిటోనేటర్లు, ఫోన్లు, సిమ్ కార్డులు, కారు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. వనపర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తిలో గుప్త నిధుల పేరుతో నమ్మించి కిరాతకంగా హత్యలు చేశాడు. కర్ణాటకలోని బలగనూరు, ఏపీలోని అనంతపురం జిల్లాల్లోనూ హత్యలు చేశాడు.

## గుంటూరు మున్సిపల్ కమిషనర్ కు జైలు శిక్ష

**గుంటూరు :** గుంటూరు మున్సిపల్ కమిషనర్‌కు నెల రోజుల జైలు శిక్ష విధించింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. జైలు శిక్షతో పాటు 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.. వచ్చే నెల జనవర 2వ తేదీ 2023న హైకోర్టు రిజిస్ట్రారు కార్యాలయంలో లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.. గుంటూరు కొత్తపేటలో యడవల్లివారి సత్రం లీజు చెల్లింపులో హైకోర్టు ఆదేశాలు పాటించక పోవటంతో.. కోర్టు ధిక్కరణ కింద ఈ ఆదేశాలు ఇచ్చింది ఏపీ హైకోర్టు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని యడవల్లి వారి సత్రాన్ని అక్రమంగా ఆక్రమించుకొని ఎటువంటి లీజ్ చెల్లించకుండా స్కూల్‌ను నడుపుతున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. పిటిషనర్‌లకు రూ.25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలను మున్సిపల్ కమిషనర్ అమలు చేయలేదు. దీంతో కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని పిటిషనర్ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన హైకోర్టు.. మున్సిపల్ కమిషనర్ కీర్తికి నెల రోజుల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. జనవరి 2న హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ఆమెను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

## ఎంపి సాహును అరెస్టు చేయాలి

**నిర్మల్** జార్ఖండ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహూ వద్ద దొరికిన నల్లధనం కేసులో సాహూను అరెస్టు చేసి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేసారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేసారు. .

## హాస్టల్ విద్యార్థినుల మధ్య ఘర్షణ

**నిజామాబాద్** ఆర్మూర్ ఎస్సి బాలికల హాస్టల్ లో విద్యార్థినుల మధ్య ఘర్షణ జరిగింది. సోమవారం రాత్రి పడుకునే సమయంలో గొడవ జరిగింది. ఘర్షణలో గాయపడ్డ రుక్మిణి అనే టెన్త్ క్లాస్ విద్యార్థిని అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆమెను ఆసుపత్రి కి తరలించారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, బుధవారం 13, డిసెంబర్ 2023

# లోక్ సభ ముందుకు క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులు

సిద్ధమవుతోంది.మరోవైపు నిందితులకు రక్షణగా మానసిక అనారోగ్యం స్థానంలో అసౌఖ్యంతో సహా పార్లమెంటరీ ప్యానెల్ సూచించిన కొన్ని మార్పులను చేసేందుకు వీలుగా కొత్త ముసాయిదా చట్టాలను తీసుకురావడానికి లోక్‌సభ నుండి మూడు కొత్త క్రిమినల్ చట్ట బిల్లులను ఉపసంహరించుకోవాలని కేంద్రం నిర్ణయించింది. మరోవైపు ఈ చట్టాల్లో ప్రతిపాదిస్తున్న సవరణల్లో తీవ్రవాదం నిర్వచనాన్ని కూడా పునర్ నిర్వచించబోతున్నారు. నకిలీ కరెన్సీని వ్యాప్తి చేయడం లేదా కిడ్నాప్ చేయడం, గాయపరచడం లేదా మరణానికి కారణమయ్యే చర్యల ద్వారా దేశం యొక్క ఆర్థిక, ద్రవ్య భద్రతకు ముప్పు కలిగించడం వంటి అంశాల్ని తీవ్రవాదం నిర్వచనంలో చేర్చుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇవి భారతీయ న్యాయ సంహిత లేదా బీఎన్ఎస్ కి ప్రతిపాదించబడిన సవరణల్లో ఉన్నాయి. ఇది ప్రస్తుత క్రిమినల్ చట్టాలను భర్తీ చేసే మూడు బిల్లులలో ఒకటి.

# కారుకు బైబై.. చేయికి జైజై

### నిర్మల్, ఖానాపూర్‌లో..

నిర్మల్, ముథోల్ స్థానాలను మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. ఖనాపూర్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ మూడు నియోజకవర్గాల్లోనూ మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వారు ఈసారి ఓడిపోయారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు అంతర్మథనంలో పడ్డాయి. నిర్మల్ పురపాలక సంఘం చైర్మన్‌తోపాటు మెజార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లాలోని సీనియర్ నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది. నిర్మల్ పురపాలక సంఘంలో 42 వార్డులు ఉండగా.. 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30, కాంగ్రెస్ 7, ఏఐఎంఐఎం రెండు స్థానాలు కైవసం చేసుకోగా.. స్వతంత్రులు ఇద్దరు, బీజేపీ నుంచి ఒక్కరు గెలుపొందారు. కొన్ని నెలలు గడిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లు ఒక్కొక్కరూ పార్టీలు మారారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో చేరేందుకు బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది కౌన్సిలర్లు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. మిగతా 14 మందిలో ఒకరు మూడు నెలల క్రితం బీజేపీలో చేరారు. మరో ఆరుగురు కూడా అందులో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మిగిలిన ఏడుగురు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు.ఇక కొత్తగా ఏర్పడిన ఖానాపూర్ పట్టణంలో 12 వార్డులు ఉండగా.. అప్పుడు జరిగిన ఎన్నికల్లో భారాస ఆరు, కాంగ్రెస్ అయిదు, ఒక స్థానంలో బీజే పీ గెలిచింది. గతేడాది ఇక్కడి మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్‌పై తొమ్మిది మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన నోటీసును అప్పటి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి అందించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా చాలా పురపాలక సంఘాల చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాల అలజడి నెలకొనగా కొత్త మున్సిపల్ చట్టం ప్రకారం పురపాలకవర్గం కొలువుదీరి నాలుగేళ్లు పూర్తయితేనే అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చే అవకాశం ఉంది. ఆ సమయంలోనే అవిశ్వాస తీర్మాన నోటీసులపై ప్రభుత్వం స్పందించలేదు. వచ్చే జనవరి నెలాఖరుతో నాలుగేళ్ల పురపాలన ముగియనున్న నేపథ్యంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఇక్కడి పురపాలక సంఘంలో తొమ్మి మంది కౌన్సిలర్లు సమాయత్తమవుతున్నట్లు తెలిసింది.

### ఆర్మూర్‌లోనూ..

ఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీలోనూ ప్రస్తుత పాలకవర్గంపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు కసరత్తు చేస్తున్నారు. మంగళవారం మెజారిటీ కౌన్సిలర్లు రహస్యంగా సమావేశమయ్యారు. మొన్నటి వరకు ఆర్మూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండగా, ప్రస్తుతం అక్కడ బీజేపీ గెలిచింది. దీంతో వీళ్లు కూడా పాలకవర్గాన్ని దించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. 26 మంది కౌన్సిలర్లు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అవిశ్వాసానికి అనుమతి ఇవ్వాలని కోరారు.

# వైజాగ్ షిఫ్టింగ్ పై హైకోర్టుకు జగన్ సర్కార్ క్లారిటీ

ఈ వాజ్యాన్ని కూడా త్రిసభ్య ధర్మాసనానికి పంపాలని ప్రభుత్వం హైకోర్టును కోరింది. విశాఖకు కార్యాలయాల తరలింపుపై సోమవారం జరిగిన విచారణలో హైకోర్టు ఆఫీసులు ఇప్పటికిప్పుడు తరలిస్తున్నారా లేక ఎప్పుడు తరలిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అయితే ప్రభుత్వ న్యాయవాది నుంచి సమాధానం లేకపోవడంతో ఇవాళ పూర్తి వివరాలతో రావాలని కోరుతూ విచారణ వాయిదా వేశారు. దీంతో మంగళవారం మరోసారి ఇదే అంశం చర్చకు వచ్చింది. దీంతో ప్రభుత్వం ప్రస్తుతానికి కార్యాలయాలను తరలించడం లేదంటూ హైకోర్టుకు క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వం హైకోర్టుకు చెబుతున్న దానికి భిన్నంగా వైజాగ్ కు ఆఫీసుల తరలింపు జరుగుతోందంటూ పిటిషనర్ల తరపు న్యాయవాదులు పదే పదే ప్రస్తావించడంతో హైకోర్టు దీనిపై క్లారిటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. దీంతో ప్రభుత్వం.. ప్రస్తుతానికి ఆఫీసులు తరలించడం లేదని, దీనిపై జరుగుతున్న ప్రచారం కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేసింది. దీంతో వైజాగ్ కు ఆఫీసుల తరలింపుపై స్పష్టత వచ్చినట్లయింది. మరోవైపు సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటుకు సంబంధించిన పిటిషన్ త్రిసభ్య ధర్మాసనం ముందు పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో వైజాగ్ కు ఆఫీసుల తరలింపు పిటిషన్ కూడా అక్కడికే బదిలీ చేయాలని ప్రభుత్వం కోరుతోంది. ఇదే అంశాన్ని రిజిస్ట్రీలో దరఖాస్తు కూడా చేసింది. ఈ విషయాన్ని ఇవాళ న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ముందు ప్రభుత్వ న్యాయవాది వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై విచారణ వాయిదా కోరారు. దీంతో హైకోర్టు 18కి వాయిదా వేసింది.

# ఏపీ ఫైబర్ నెట్ కేసులపై ఎవరూ మాట్లాడొద్దు

ఆదేశాలు జారీ చేసింది. ఏపీ ఫైబర్ నెట్ కేసుపై చంద్రబాబు మాట్లాడకుండా కట్టడి చేయాలని సుప్రీంకోర్టును ఏపీ సీఐడీ కోరింది. అయితే ప్రభుత్వం కూడా దీనిపై మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలని చంద్రబాబు లాయర్ కోరారు. దీంతో న్యాయస్థానంలో ఉన్న కేసుపై ఇరు వర్గాల్ని మాట్లాడకుండా కట్టడి చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసు విచారణను జనవరి 17వ తేదీకి వాయిదా వేసింది. ఇవాళ కేసు విచారణ సందర్భంగా ఇరు వర్గాల మధ్య వాడీవేడీ వాదనలు సాగాయి.ఫైబర్ నెట్ కేసుకు సంబంధించిన అంశాలపై చంద్రబాబు బహిరంగంగా మాట్లాడటంపై సీఐడీ అభ్యంతరం తెలిపింది.

తనను జైలుకు పంపిన అంశాలపై చంద్రబాబు బయట మాట్లాడుతున్నట్లు ప్రభుత్వ లాయర్లు సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. కాబట్టి ఈ కేసుపై చంద్రబాబు బహిరంగంగా మాట్లాడకుండా ఆంక్షలు విధించాలని లాయర్లు కోరారు. అనంతరం చంద్రబాబు లాయర్ సిద్ధార్థ్ లూథ్రా వాదిస్తూ ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అదనపు ఏజీ పొన్నవోలుతో పాటు సీఐడీ ఛీఫ్ సంజయ్ ఢిల్లీ వరకూ వచ్చి ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇరు వర్గాల వాదనలపై స్పందించిన సుప్రీంకోర్టు కోర్టు పరిధిలో ఉన్న ఈ అంశంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఇరు వర్గాలను ఆదేశించింది. ఈ మేరకు ఇరుపక్షాలూ సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. దీంతో ఈ కేసు విచారణను జనవరి 17కు వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది.

### క్వాష్ పిటిషన్ పై తీర్పు అక్టోబర్ 18వ తేదీన రిజర్వ్

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో టీడీపీ చీఫ్ చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై తీర్పును సుప్రీం కోర్టు అక్టోబర్ 18వ తేదీన రిజర్వ్ చేసింది. అప్పటి నుంచి తీర్పు పెండింగ్ లో ఉంది. గత విచారణ సమయంలో చంద్రబాబు దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై తీర్పు తర్వాత విచారణ చేస్తామని తెలిపామని ఆ తీర్పు ప్రాసెస్ లో ఉన్నందున విచారణను వాయిదా వేస్తున్నామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. పన్నెండో తేదీకి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. క్వాష్ పిటిషన్ పై తీర్పు డిసెంబర్ పన్నెండో తేదీ లోపు వస్తుందని భావిస్తున్నారు.

### చంద్రబాబు పిటిషన్లపై విచారణల్లో వరుస వాయిదాలు

చంద్రబాబుపై ప్రభుత్వం పెట్టిన ఇబ్బడిమబ్బడి కేసుల గురించి అటు ఏసీబీ కోర్టులో ఇటు హైకోర్టులో సుప్రీంకోర్టులో అదే పనిగా విచారణకు వస్తున్నాయి. కానీ క్వాష్ పిటిషన్ పై తీర్పు రాని కారణంగా వాయిదా పడుతూ వస్తున్నాయి. చివరికి చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ కూడా ఈ కారణంగానే వాయిదా పడింది. ఆ కేసు పదకొండో తేదీకి వాయిదా పడింది. హైకోర్టులో కూడా వివిధ కేసుల్లో ముందస్తు బెయిల్స్ పై విచారణ కూడా వాయిదాల మీద వాయిదాలు పడుతుంది.

### క్వాష్ పిటిషన్ తీర్పుపై ఉత్కంఠ

క్వాష్ పిటిషన్ తీర్పు చంద్రబాబుకు అనుకూలంగా వస్తే ఆయన పై పెట్టి నకేసులన్నీ అక్రమం అని తేలుతాయి. కోర్టుల్లో ఉన్నవన్నీ తేలిపోతాయి. వాటికి విచారణ అర్హత కూడా ఉండదు. ఒక వేళ చంద్రబాబుకు 17ఏ వర్తించదని సుప్రీంకోర్టు చెబితే మాత్రం అన్ని కేసుల్లో విచారణలు దాదాపుగా పూర్తయినందున తీర్పులు వెల్లడించాల్సి ఉంటుంది. ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో చంద్రబాబును రాజకీయానికి దూరం చేయాలనుకుంటున్న జగన్ రెడ్డి పన్నాగాలు వర్కవుట్ అవుతాయా లేదా అన్న క్వాష్ పిటిషన్ పై తీర్పును బట్టి వెల్లడయ్యే అవకాశం ఉండటంతో అందరిలోనూ ఆసక్తి ఏర్పడింది.

# 2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగామి

పంపించేందుకు రెడీ అవుతోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఈ మేరకు మనోరమ ఇయర్బుక్ 2024 వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 2040 నాటికి వ్యోమగామిని చంద్రుడిపైకి పంపాలన్న లక్ష్యంతో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన నలుగురు పైలట్లను వ్యోమగాములుగా శిక్షణ ఇవ్వడానికి ఎంపిక చేసినట్టు ఇస్రో అధిపతి సోమనాథ్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ వ్యోమగాములు గగన్‌యాన్ మిషన్ కింద బెంగళూరులో ఆస్ట్రోనాట్ ట్రైనింగ్ ఫెసిలిటీలో శిక్షణ పొందుతున్నట్లు సోమ్నాథ్ తెలిపారు. భూమికి సమీపంగా ఉండే దిగువ కక్ష్యలోకి ఇద్దరు లేదా ముగ్గురు వ్యోమగాములను పంపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సోమనాథ్ వివరించారు. అంతరిక్షంలో వారు మూడు రోజులు గడిపాక సురక్షితంగా భూమికి తిరిగి వస్తారని పేర్కొన్నారు. గతవారం విడుదలైన మనోరమ ఇయర్ బుక్ 2024లో ఈ వివరాలను ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు.2025 నాటికి భారతీయ అంతరిక్ష స్టేషన్‌ను ప్రారంభించాలని ప్రధాని మోడీ అత్యంత ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను నిర్దేశించారని సోమనాథ్ వివరించారు. ప్రపంచ అంతరిక్ష వేదికపై భారత ఉనికి మరింత పటిష్ఠం కావడానికి వీలుగా శుక్ర, అంగారక గ్రహాలపై అన్వేషణ ప్రారంభించాలని ప్రధాని మోడీ లక్షాలను నిర్దేశించారని సోమనాథ్ తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధన కార్యక్రమం రానున్న సంవత్సరాల్లో ఉన్నత శిఖరాలకు చేరగలదని సోమనాథ్ ధీమా వ్యక్తం చేశారు. కాగా, గగన్‌యాన్ మిషన్‌లో వ్యోమగాములను సురక్షితంగా గగనంలోకి పంపగలిగే కీలకమైన సాంకేతిక వ్యవస్థ వ్యోమనౌకలో ఉంది. ఈ ఆర్బిటల్ మోడ్యూల్‌లో క్రూ మోడ్యూల్ సర్వీస్ మోడ్యూల్, ప్రాణాధార వ్యవస్థలు ఉన్నాయి. అయితే గగన్‌యాన్‌కు ముందు ఇస్రో ఎయిర్‌డ్రాప్ టెస్ట్, ప్యాడ్ అబార్ట్ టెస్ట్, వ్యోమనౌకపై ప్రయోగాలతోపాటు రెండు మానవ రహిత ప్రయోగాలు (జీ1, జీ 2) కూడా చేపట్టనుంది. ఈ దిశగా ఇప్పటికే టెస్ట్ వెహికల్ ప్రయోగాన్ని ఇస్రో నిర్వహించింది. అత్యవసర సమయాల్లో వ్యోమగాములు సురక్షితంగా తప్పించుకోడానికి అవసరమైన క్రూ ఎస్కేప్ సిస్టమ్ (సీఈఎస్) ను పరీక్షించింది.

# సగం మంది మంత్రులకూ టిక్కెట్ లేనట్లే

ఉషశ్రీ చరణ్, గుమ్మనూరు జయరాం, నారాయణ స్వామి, చెల్లుబోయిన, జోగి రమేష్, విడదల రజని, అంజాద్ భాషా, పినిపె విశ్వరూప్ మొత్తం 10మంది మంత్రులకు టికెట్లే లేవని చెబుతున్నారు. మరి కొంతమంది ఈ లిస్టులో చేరవచ్చు కూడా. 11మంది ఇన్ చార్జులను మారుస్తూ సోమవారం బయటకొచ్చిన లిస్టు జస్ట్ శాంపిల్ మాత్రమే. గెలుపే లక్ష్యంగా అని ఆల్రెడీ చెప్పేశారు కాబట్టి.. మంత్రుల స్థానాల మార్పునకు కూడా కారణం అదే అనుకోవాలి. ఏకంగా 65సీట్లలో మార్పులు చేర్పులు, తొలగింపులు జరుగుతుండటంతో మంత్రులు సైతం పక్కకు తొలగాల్సి వస్తోంది.

### పోటీ నుంచి వైదొలిగేందుకు అంబటి రాంబాబు ఓకే

అంబటి రాంబాబు వైసీపీకి పేరున్న ఫేస్. ప్రత్యర్థులపై మాటలతో దాడి చేసే ఈ మంత్రి సొంత జిల్లాలో మాత్రం వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. సత్తెనపల్లిలో అనేక సందర్భాల్లో ప్రజలు నేరుగా ఎదురుతిరిగిన సంఘటనలు ఉన్నాయి. వైఎస్‌కు ముఖ్య అనుచరుడిగా ఉండటం మొదట్లోనే కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చేసి జగన్ తో నడవడం, పార్టీ పట్ల విధేయత అనేవి ఆయనకు మంత్రి పదవిని తెచ్చాయి తప్ప జిల్లా అంతటిని నడిపించగల సమర్థత వల్ల కాదు. మీడియాలో పాపులర్ అయిన ఆయన సొంత జనాలకు ఆకట్టుకోవడంలో విఫలమయ్యారు. ఇది గుర్తించే పక్కన పెడుతున్నారని, ఈ విషయం ఆయనకు చెప్పేయడం అంబటి ఒప్పుకోవడం కూడా జరిగిందని టాక్.

### రోజాకూ టిక్కెట్ లేదని టాక్

ఎంతో కాలంగా పార్టీతో ఉన్న రోజాకు మొదటి విడతలో మంత్రిపదవి రాకపోవడంతో.. ఆమెకున్న పాపులారిటీ దృష్ట్యా రెండోసారి ఇచ్చారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా పాపులర్ అయిన రోజా సొంత నియోజకవర్గంలో మాత్రం ప్రజలకు దూరంఅయ్యారు. స్థానిక రాజకీయాలు కూడా అందుకు కారణం. లోకల్ లీడర్లంతా ఎదురుతిరగడంతో ఆమెకు తీవ్రంగా ఎదురుగాలి ఉంది. అయితే ఈ విషయంలో రోజాను ఇంకా కన్విన్స్ చేయలేదు.

### విడదల రజనీకి బ్యాడ్ లక్

వైసీపీలో మరో పాపులర్ మంత్రి విడదల రజని. అనూహ్యంగా పార్టీ టికెట్ దక్కించుకుని తొలివిడతే మంత్రి కూడా అయిపోయిన ఆమె సొంత నియోజకవర్గంలో మాత్రం సమన్వయం చేసుకోలేకపోయారు. స్థానిక నాయకులు ఎవ్వరూ ఆమెను యాక్సెప్ట్ చేయడం లేదు. దీంతో గుంటూరుకు తీసుకొచ్చినప్పటికీ అది కూడా తాత్కాలికమే అన్నమాట పార్టీ క్యాంపులో వినిపిస్తోంది.

### వివాదాస్పద మంత్రులకూ నో చాన్స్

చెల్లుబోయిన శ్రీనివాస్ కు ఈసారి సుభాష్ చంద్రబోస్ నుంచి గట్టి పోటీ వస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో తనకే టికెట్ కావాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీంతో రాజమండ్రి ఎంపీగా చెల్లుబోయిన ను పంపాలని అనుకుంటున్నారు. ఉషశ్రీ చరణ్ తో పార్టీకి చాలా సమస్యలు వచ్చాయి. లోకల్ లీడర్లతో సయోధ్య కుదరకపోవడంతోపాటు భూ ఆక్రమణ ఆరోపణలు పార్టీని ఇబ్బంది పెట్టాయి. కాబట్టి ఆమెకు వీడ్కోలు చెబుతున్నారు. గుమ్మనూరు జయరాం పై వచ్చినన్ని ఆరోపణలు ఏ మంత్రిపైనా రాలేదు. చాలా తీవ్ర ఇబ్బందులున్నప్పటికీ ఆయన్ను మంత్రిగా పూర్తి కాలం కొనసాగించారు. మంత్రులను మార్చినప్పుడు కూడా జయరాం ను తప్పించలేదంటే కారణం వాల్మీకి వర్గం నుంచి మరో వ్యక్తి లేకపోవడమే. ఇప్పుడు తలారీ రంగయ్యను అసెంబ్లీకి తెచ్చి జయరాంను తప్పించేస్తున్నారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామిపై వ్యతిరేకత , సానుకూలత రెండూ లేవు. ఇప్పటి స్పీడ్ రాజకీయాలకు ఆయన పనికిరాడని పక్కన పెడుతున్నారు. పెడన నుంచి ఉన్న జోగి రమేష్ ది సొంత నియోజకవర్గం కాదు. ఆయనపై వ్యతిరేకత ఉన్నప్పటికీ వైసీపీ గాలిలో గెలుచుకొచ్చారు. ఇప్పుడు అక్కడ గెలిచే అవకాశం లేకపోవడంతో ఏలూరు ఎంపీగా వెళ్లమని చెబుతున్నారు. చాలా కాలం మంత్రిగా ఉన్న పినిపె విశ్వరూప్ పై కూడా వ్యతిరేకత ఉంది. కొనసీమ అల్లర్ల సమయంలో అది మరింత పెరిగింది. ఆయనకు ఉన్న ఆరోగ్య సమస్యల కారణంగా కూడా పక్కన పెట్టి.. ఆయన కుమారుడికి మరోచోట టికెట్ ఇవ్వాలనుకుంటున్నారు. వీళ్లు కాకుండా సీనియర్ మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి, బుగ్గన వంటి వారి సీట్లపై ఏ ప్రభావం లేనప్పటికీ పార్టీ వ్యూహాత్మకంగా కొంతమందిని ఎంపీగా పోటీ చేయాలని చెబుతోంది. ధర్మాన, బొత్సతో ఇవే మంతనాలు నడుస్తున్నాయి. అందుకేనేమో బొత్స సత్యనారాణ వేసీపీలో ఏదీ శాశ్వతం కాదన్నారు.

### కేసీఆర్ అలా.. జగన్ ఇలా..

అభ్యర్థుల మార్పుపై ఎప్పటి నుంచో కసరత్తు జరుగుతున్నప్పటికీ తెలంగాణ ఎన్నికల ఫలితాలు దీనిని మరింత ముందుకు నెట్టాయి తెలంగాణలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వల్లనే ఎక్కువ స్థానాల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ విశ్లేషిస్తోంది.

ఆ పార్టీ ఆ విషయాన్ని ముందే గుర్తించినప్పటికీ అభ్యర్థులను ఎక్కువ సంఖ్యలో మారిస్తే తమపై వ్యతిరేకత ఉందన్న విషయాన్ని ముందే ఒప్పుకున్నట్లు అవుతుందని లేకపోతే వాళ్లు వేరే పార్టీలోకి వెళితే ఇబ్బంది ఎదురవుతుందని కేసీఆర్ మొండిగా ముందుకెళ్లారు. కేసీఆర్‌ది ఓ రకమైన మొండితనమైతే జగన్ ది మరోరకం. ఆల్రెడీ 175 అని టార్గెట్ ఫిక్స్ చేసిన జగన్ ఈ విషయంలో వెనక్కు తగ్గేలా లేరు. ఏది ఏమైనా సరే ఏలాంటి ఫలితం వచ్చినా సరే ముందుకే అన్నట్లుగా ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా లెక్కలు, కూర్పులు చేర్పులతో జగన్ ఎప్పుడూ పకడ్బందీగానే వెళతారు. ఆయన కాన్ఫిడెన్సు పోయిన సారి మంచి రిజల్ట్ ఇచ్చింది. ఈ మార్పు మరి రిజల్టును పాజిటివ్ చేస్తుందా.. లేక ముందే తమపై వ్యతిరేకతను చాటుతుందా అన్నది చూడాలి.

# కుంగిపోవద్దు..

సంగారెడ్డిలో మాత్రం గులాబీ జెండానే ఎగిరిందన్నారు. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా కూడా ప్రతి కార్యకర్త ఓ అభ్యర్థిగా మారి కష్టపడి పని చేశారని హరీశ్ రావు ప్రశంసించారు. అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోలేదని లేనప్పుడు కుంగిపోలేదన్నారు హరీశ్ రావు. బీఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా ఎప్పుడూ ప్రజల పక్షమేనని చెప్పుకొచ్చారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టింది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేశారు. అయితే కేవలం 2 శాతం ఓట్లతోనే అధికారం కోల్పోయామన్న హరీశ్ రావు ప్రజలు ఈసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచి పాలన చేయాలని కోరుకుందామన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం ప్రతిపక్షంగా కొట్లాడుదామన్నారు.ప్రజల సమస్యలపై పోరాడే వారికే ప్రజాక్షేత్రంలో భవిష్యత్ ఉంటుందని హరీశ్ రావు చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దని ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. అందరం కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదామని తప్పొప్పులు సరి చేసుకొని ప్రజల పక్షాన నిలబడుదామని హరీశ్ రావు సూచించారు.

# గజగజ వణకాల్సిందే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే తెలంగాణలో ఎముకలు కొరికే చలి ప్రజలను వణికిస్తోంది. రాత్రిపూటే కాదు పగటిపూట కూడా ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ చలిపై అప్డేట్ ఇచ్చింది. రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వచ్చే రెండు, మూడు రోజులు చలి తీవ్రత విపరీతంగా ఉంటుందని పేర్కొంది. పలు చోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు పడిపోయే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఆకాశం నిర్మలంగా ఉంటుందని డిసెంబర్ 19 వరకు వర్షాలు కురిసే ఛాన్స్ లేదని పేర్కొంది. ఆ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు సాధారణ స్థితికి చేసుకుని ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. డిసెంబరు ఆఖరి వారం నుంచి చలి తీవ్రత పెరగడంతో పాటు శీతల గాలులు కూడా వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.రాత్రుళ్లు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒక డిగ్రీ తక్కువగా నమోదవుతున్నాయని అధికారులు వివరించారు. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో 12 నుంచి 13 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలో అత్యల్పంగా మెదక్ జిల్లాలో 12.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెంలో 18 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించారు. పగటి పూట ఉష్ణోగ్రతలు సగటున 28 నుంచి 31 డిగ్రీల మధ్య ఉంటున్నాయని తెలిపారు. అందులోనూ అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 31 డిగ్రీలు నమోదవగా అత్యల్పంగా హైదరాబాద్‌తో పాటు నగర శివారు ప్రాంతాల్లో 28 నుంచి 29 డిగ్రీల మధ్య నమోదవుతున్నట్టు తెలిపారు.అయితే రెండు రోజులుగా కిందిస్థాయి నుంచి తూర్పు దిశగా బలమైన గాలులు వీస్తున్నాయని అధికారులు తెలిపారు. మరో రెండు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు.

# దయచేసి ఆస్పత్రికి రాకండి

రాజ్ సహా పలువురు మంత్రులు, పలు రంగాల ప్రముఖులు కేసీఆర్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు. తాను త్వరలోనే కోలుకొని వస్తానని, తనను కలిసేందుకు ఆస్పత్రికి ఎవరూ రావొద్దంటూ కేసీఆర్ మంగళవారం (డిసెంబర్ 12) ఒక ప్రత్యేక వీడియోలో విజ్ఞప్తి చేశారు. 'ఇన్ఫెక్షన్ వస్తుందని డాక్టర్లు నన్ను బయటకు పంపించడంలేదు. కోలుకొని త్వరలోనే మీ ముందుకు వస్తా. నాతో పాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వందలాది పేషంట్లకు ఇబ్బంది కలగకూడదు' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒకింత భావోద్వేగంతో విజ్ఞప్తి చేశారు. అయితే, కేసీఆర్ వీడియో విడుదల చేసినప్పటికీ.. అప్పటికే ఆస్పత్రి వద్ద ఉన్న వందలాది మంది కార్యకర్తలు తాము కేసీఆర్‌ను చూడనిదే ఇక్కడ నుంచి కదలమంటూ ఆందోళనకు దిగారు. వీరిలో పలువురు మహిళలు కూడా ఉన్నారు. 'రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మందిగా తరలివచ్చిన నా అభిమానులందరికీ నా హృదయపూర్వక వందనాలు. నాకు అనుకోకుండా జరిగిన యాక్సిడెంట్ వల్ల యశోదా ఆస్పత్రిలో ఉన్నాను. ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని, దానివల్ల సమస్య ఇంకా తీవ్రమవుతుందని, నెలల తరబడి బయటికి పోలేరని వైద్య బృందం హెచ్చరించారు' అని కేసీఆర్ తెలిపారు. 'మీ అభిమానానికి చేతులెత్తి దండం పెడుతున్నా. మీరందరూ బాధపడకుండా, మీ మీ స్వస్థలాలకు మంచిగా, క్షేమంగా వెనుదిరిగి పోవాలె. కనీసం ఇంకో 10 రోజుల వరకు ఎవ్వరూ కూడా ఆస్పత్రికి తరలిరావొద్దని, అది అందరికీ మంచిది కాదని నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నా. కింద ట్రాఫిక్ ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఆస్పత్రిలో వందలాది మంది చికిత్స పొందుతున్నారు. వాళ్ల క్షేమం కూడా మనకు ముఖ్యం. అందువల్ల దీన్ని అన్యదా భావించకుండా క్రమశిక్షణతోని అందరూ మీ ఇళ్లకు తిరిగి వెళ్లండి. నేను మంచిగైన తర్వాత రోజు ప్రజల మధ్య ఉండేవాణ్నే కాబట్టి తప్పకుండా కలుసుకుందాం' అని కేసీఆర్ అన్నారు. 'కింద కేటీఆర్, మన మిత్రపక్ష నాయకులు అక్బరుద్దీన్ ఉన్నారు. వారందరూ మీకు చెబుతారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మీరందరూ నా మాట మన్నించి, క్షేమంగా ఇంటికి తరలివెళ్తారని భావిస్తున్నా' అని కేసీఆర్ అన్నారు.

# 'టీఎస్పీఎస్సీ'ని ప్రక్షాళన చేయాలి

పరీక్షల క్వశ్చన్ పేపర్లు లీక్ అవ్వడంపై కీలక వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇతర పరీక్షల డేట్లు, ఎప్పుడు నిర్వహించాలనుకుంటున్నారనే అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలిసింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిస్థితులకు అనుగుణంగా కమిషన్ తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, పోలీసులు ఉన్నతాధికారులు, కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. సచివాలయంలో విద్యా శాఖపై కూడా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన పేపర్ లీకేజీలు, ఇతర ఇబ్బందులను ప్రస్తావించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వకుండా ఉండేలా సాఫీగా పరీక్షలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు.

### టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలన్న రేవంత్

టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యూపీఎస్సీ విధానంపై, ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లపై సమగ్ర అధ్యయనం చేసి.. నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియామకాలు పారదర్శకంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కమిషన్ ఏర్పాటు ఉండాలన్నారు. పది, ఇంటర్ పరీక్షలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు వర్సిటీల పనితీరుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అంతేగాక, రాష్ట్రంలో ఎక్కడ జూనియర్ కాలేజీలు అవసరమో నివేదిక ఇవ్వాలని సూచించారు.

### టీఎస్‌పీఎస్సీ సభ్యుల రాజీనామా

టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి ఇప్పటికే రాజీనామా చేయగా తాజాగా, కమిషన్‌లోని ఐదుగురు సభ్యులు రాజీనామా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ ప్రక్షాళన చేపట్టిన నేపథ్యంలో వరుస రాజీనామాలు చోటు చేసుకోవడం గమనార్హం.

# అవనిగడ్డలో ఉద్రిక్తత

**అవనిగడ్డ** అవనిగడ్డ తహసీల్దార్ కార్యాలయం ముందు డీఎస్సి నిరుద్యోగులు బైఠాయించారు. తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంటున్న వందలాదిమంది డీఎస్సి నిరుద్యోగులు, మినీ డీఎస్సి వద్దు...మెగా డీఎస్సి కావాలి అంటూ నినాదాలు చేసారు. డీఎస్సి నిరుద్యోగులకు పలు రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించారు

# యాదగిరి గుట్టలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి

**యాదాద్రి** ఏపీ ఏంపీ మోపిదేవి వెంకటరమణా రావు మంగళవారం నాడు యాదాద్రిలోని లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. అయన కుటుంబ సమేతంగా దర్శనానికి వెళ్లారు.

# శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ డిప్యూటీ సీయం మల్లు బట్టి విక్రమార్క

**తిరుమల** తెలంగాణలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వానికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్టు డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క పేర్కొన్నారు. తిరుమల లో స్వామి వారిని దర్శనం కోసం కుటుంబ సభ్యులతో వెళ్లిన ఆయనకి టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు.

ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులచే వేద ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలను డిప్యూటీ సీఎం స్వీకరించారు. అనంతరం ఆలయం వేలుపల మీడియాతో మాట్లాడిన ఆయన తెలుగు వారందరూ సంతోషంగా ఉండాలని ఆ శ్రీవారి ఆశీస్సులు తెలుగు ప్రజల పైన ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.



# 15న విడుదలకు సిద్ధంగా అఘోరి

బుల్లితెర నటుడు సిద్ధు సిథ్ కథానాయకుడిగా మారి..హీరోగా నటించిన 'అఘోరి' చిత్రం ఈనెల 15న విడుదలకు సిద్ధమైంది. ఇందులో షాయాజీ షిండే వైవిధ్యభరితమైన పాత్రను పోషించారు. పీవీఆర్ పిక్చర్స్ విడుదల చేసే ఈ చిత్రాన్ని మోషన్ ఫిల్మ్ పిక్చర్స్ ఐఎన్‌సీ పతాకంపై నిర్మాత సురేష్ కే మేనన్ నిర్మించారు. డీఎస్ రాజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. శృతి రామకృష్ణన్ హీరోయిన్‌గా నటించగా, ఇతర పాత్రలను మైమ్ గోపి, డార్లింగ్ మదన గోపాల్, రియామికా, మాధవి, వెట్రి, కార్తీ, శరత్, డిజైనర్ భవన్ తదితరులు పోషించారు. వసంత్ ఛాయాగ్రహణం అందించగా, ఫోర్ మ్యూజిక్ బ్యాండ్ పేరుతో నలుగురు సంగీత దర్శకులు సంగీత స్వరాలను సమకూర్చారు. ఈ చిత్ర కథను దర్శకుడు డీఎస్ రాజ్‌కుమార్ వివరిస్తూ... ఇది పూర్తిగా వినోదాత్మక చిత్రం. ఆరు నుంచి అరవైయేళ్ళ వారు చూసేలా అన్ని రకాల కమర్షియల్ ఫీచర్లతో రూపొందించాం. అఘోరిగా షిండే అద్భుతంగా నటించారు. కేరళలోని అటవీ ప్రాంతాల్లో వేసిన భారీ సెట్లలో అఘోరీలతో ఉండే సన్నివేశాలను భీతిగొల్పేలా తెరకెక్కించాం. సినిమాలో గ్రాఫిక్స్ ప్రతి ఒక్కరినీ అబ్బురపరిచేలా ఉంటాయి. తెలుగులో 'సహా' చిత్రంలో నటించిన జక్కుల్లా బాబు ప్రతి నాయకుడి పాత్రను పోషించారు. కర్ణాటక ప్రభుత్వం నుంచి ఉత్తమ అవార్డు స్వీకరించిన శృతి రామకృష్ణన్ హీరోయిన్‌గా నటించారని వివరించారు.

# 21న విడుదల కానున్న డంకీ

## - వైష్ణోదేవి ఆలయంలో షారూఖ్ పూజలు




ఒకే ఏడాది రెండు వెయ్యి కోట్ల సినిమాలు చేసిన హీరోగా షారుఖ్ ఖాన్ సంచలనం సృష్టించాడు. ఈ ఏడాది ప్రథమార్థంలో 'పఠాన్'తో కలెక్షన్ కోత సృష్టిస్తే. ద్వితియార్థంలో 'జవాన్'తో కలెక్షన్‌ల మోత మోగించారు. ఇప్పుడు ఏడాది చివర్లో మరో సంచలనానికి సిద్ధమవుతున్నాడు ఈ బాలీవుడ్ బాద్‌షా. ప్రస్తుతం షారుఖ్ నటించిన 'డంకీ' చిత్రం విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే. డిసెంబర్ 21వ తేదీన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర రిలీజ్‌కు ముందు షారుఖ్ ప్రముఖ పుణ్యక్షేత్రం జమ్మూకశ్మీర్‌లోని మాతా వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, ఏడాదిలో వైష్ణోదేవి ఆలయాన్ని షారుఖ్ సందర్శించడం ఇది మూడోసారి. జవాన్ చిత్రానికి ముందు గతేడాది డిసెంబర్‌లో షారుక్.. వైష్ణోమాతా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత 'పఠాన్' రిలీజ్‌కు ముందు కూడా ఆయన ఆ ఆలయాన్ని సందర్శించారు. ఆగస్టులో అక్కడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ రెండు చిత్రాలు సూపర్ డూపర్ హిట్ కావడంతో.. మూడోసారి 'డంకీ' రిలీజ్‌కు ముందు కూడా షారుఖ్ వైష్ణోదేవి ఆలయాన్ని సందర్శించారు. దీంతో ఈ చిత్రం కూడా హిట్ అవుతుందంటూ ఫ్యాన్స్ చెప్పుకుంటున్నారు.

# లవ్‌ట్రాక్‌లో పడ్డ అడవిశేష్


## - శృతిహాసన్‌తో కొత్త సినిమా



టాలీవుడ్‌లో ఉన్న యంగ్ డైనమిక్ హీరోల్లో ఒకరు అడివిశేష్. క్షణం, గూడఛారి, మేజర్, హిట్ 2 సినిమాలతో హీరోగా తనకంటూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఈ క్రేజీ హీరో కాంపౌండ్ నుంచి ఇప్పటికే గూఢచారి 2 వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అడివిశేష్ కొత్త సినిమాకు సంబంధించిన ప్రకటన ఒకటి బయటకు వచ్చింది. ఈ సారి లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ప్రేమ.. దాని వెనకున్న యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొచ్చేందుకు అడివిశేష్, శృతిహాసన్ కలిసి వస్తున్నారు.. నయా సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా.. ఆసియన్ సునీల్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. మొత్తానికి చాలా కాలం తర్వాత అడివిశేష్ నుంచి లవ్ ట్రాక్ రాబోతుండటంతో అంతా ఆసక్తి నెలకొంది. ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ అడివి శేష్.. 'జీ2' నుంచి ప్రీ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సీక్వెల్‌ను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శేష్ ఎక్స్ శృతి అంటూ తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ వదిలారు. శృతిహాసన్ ఆ మధ్య లవ్ అంటూ.. సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చింది. ఆమె ప్రేమాయణంలో కాస్త గందరగోళం నెలకొనడంతో తిరిగి సినిమాలలోకి రీ ఎంట్రీ ఇచ్చింది. రీ ఎంట్రీలో ఆమెకు మంచి హిట్స్ కూడా పడ్డాయి. 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' సినిమాలతో హిట్స్ అందుకున్న శృతిహాసన్ రీసెంట్‌గా వచ్చిన 'హాయ్ నాన్న' సినిమాలోనూ మెరిసింది. ఇప్పుడు ప్రభాస్ సరసన 'సలార్'తో సంచలనానికి సిద్ధమవుతోంది. రీ ఎంట్రీలో స్టార్ హీరోలకే ఇంపార్టెన్స్ ఇచ్చిన శృతి.. ఇప్పుడు యంగ్ హీరో శేష్‌తో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమైంది. ప్రస్తుతానికి మేకర్స్ ఈ వివరాలను మాత్రమే రివీల్ చేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే అడివి శేష్ ఇప్పటి వరకు సస్పెన్స్ థ్రిల్లర్స్‌తో అలరిస్తూ వస్తున్నాడు. కానీ ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ చూస్తుంటే.. ఇదొక లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఈ లవ్ స్టోరీతో శేష్ ఎలా మెప్పిస్తాడో చూడాల్సి ఉంది. ఈ సినిమా విషయమై శేష్.. శృతిహాసన్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేసి తన ఆనందాన్ని తెలియజేశాడు. ప్రస్తుతం ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# సూర్యతో పనిచేయడం ఓ థ్రిల్: బాబీ డియోల్




28 ఏళ్ల తర్వాత 'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్నారు బాబీ డియోల్ . ప్రస్తుతం ఆయన వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. అటు తమిళం, ఇటు తెలుగు చిత్రాలతో ముందుకెళ్తున్నారు. తెలుగులో 'హరిహర వీరమల్లు'తోపాటు బాలకృష్ణ చేయబోయే ఓ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమిళంలో సూర్య నటిస్తున్న 'కంగువా'లో విలన్ గా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాలోని తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు బాబీ దేవోల్. 'కంగువా' కథ, అందులో నా పాత్ర బాగా నచ్చింది. ఇక చిత్ర బృందం అయితే ఎప్పటికీ గుర్తుండిపోతుంది. సూర్య నటన అద్భుతంగా ఉంటుంది. అలాంటి అంకితభావం ఉన్న నటుడితో పని చేయడం ఆనందంగా ఉంది. తమిళంలో నా తొలి చిత్రమిది. ఇప్పటి దాకా ఈ తరహా పాత్ర చేయలేదు. ఇందులోనేను చేస్తున్న పాత్ర నా కంఫర్ట్ జోన్లో లేదు. ఎందుకంటే నాకు ఈ భాష తెలియదు. రెండు నెలల్లో తమిళం నేర్చుకోలేను' అని అన్నారు. కంగ అనే ఓ పరాక్రముడి కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది.

ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నారు. శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. 38 భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఐమ్యాక్స్, 3డీ వెర్షన్‌లోనూ ఇది అందుబాటులో ఉండనుంది. దిశా పఠానీ కథానాయికగా నటిస్తుండగా..వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# 22న రిలీజ్‌కు సలార్ సిద్ధం

## - పాటల విడుదల పై అభిమానుల్లో ఆత్రుత




పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం సలార్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీకి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలకు రెడీ అవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ఏదో ఒక అప్‌డేట్‌తో మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నరు. సలార్ ఫస్ట్ సింగిల్‌కు అంతా సిద్దమైంది. హోంబలే మ్యూజిక్‌లో పాటలను మీ ముందుకు తీసుకురాబోతున్నామని ట్వీట్ చేశారు మేకర్స్. మరికొద్ది సేపట్లో ఫస్ట్ సింగిల్ ప్రకటన ఉండబోతుందన్న అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు మూవీ లవర్స్. ఇటీవలే లాంఛ్ చేసిన సలార్ ట్రైలర్ నెట్టింట వ్యూస్ పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగ్రా మారుతోంది. ఇటీవలే సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకోగా.. సలార్‌కు సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తున్న సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్వీరాజ్ సుకుమారన్ హోం బ్యానర్ పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేస్తోంది. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను రిలీజ్ చేస్తుండగా.. నార్తిండియాలో అనిల్ తడని ఈ సినిమాను విడుదల చేస్తోంది. ఇక ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తోంది.

# గ్రేటర్ హైదరాబాద్ మంత్రి రేసులో

# అంజన్ కుమార్ యాదవ్

- త్వరలో జరగనున్న తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఆశలు
- అధిష్టానం, ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇస్తే మంత్రిగా అవకాశం
- ఇప్పటికే రెండుసార్లు సికింద్రాబాద్ ఎంపీగా గెలిచిన అంజన్
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్'గా కొనసాగుతున్న మాజీ ఎంపీ








**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ తరఫున మంత్రి పదవి రేసులో అంజన్ కుమార్ యాదవ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ముషీరాబాద్ కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన అంజన్ ఓటమిపాలయ్యారు.అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి సీనియర్ నేతగా, తెలంగాణ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్'గా అంజన్ కుమార్ యాదవ్ రేసులో ముందున్నారు.

## రెండు సార్లు ఎంపీగా అంజన్..

2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా అంజన్ పనిచేశారు. మరోసారి 2009లోనూ సికింద్రాబాద్ నుంచే ఘన విజయం సాధించారు. దీంతో రెండు పర్యాయాలు ఎంపీగా కొనసాగారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అంజన్ కీలక సమయాల్లో రెండుసార్లు ఎంపీగా గెలవడం విశేషం.మరోవైపు తెలంగాణ అంతటా కాంగ్రెస్ భారీ విజయం నమోదు చేసినా గ్రేటర్ ఓటర్లు మాత్రం కాంగ్రెస్‌కు మొండి 'హస్తం' చూపారు. ఫలితంగా గ్రేటర్ మంత్రి పదవిపై కాంగ్రెస్ శ్రేణుల ఆశలు అడియాశలయ్యాయి.రెండో విడత కేటాయింపుల్లో భాగంగా ఎమ్మెల్సీ కోటాలో మాత్రమే హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు మంత్రి పదవులను కేటాయించే అవకాశం ఉంది. ఈ దిశగా కాంగ్రెస్ ఇప్పటికే కసరత్తును ప్రారంభించినట్లు గాంధీ భవన్ వేదికగా పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. మరోవైపు ఒకే సామాజికవర్గానికి పదవులు ఎక్కువగా కట్టబెట్టారనే పేరు రాకుండా కాంగ్రెస్ అప్రమత్తమవుతోంది. ఫలితంగా గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీలుగా ఎంపికైన తర్వాతే నగరం కోటాలో మంత్రి పదవి లభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### సిటీలో ఖాతా తెరవని కాంగ్రెస్..

1. ఖైరతాబాద్ – విజయారెడ్డి
2. ముషీరాబాద్ – అంజన్ కుమార్ యాదవ్
3. అంబర్ పేట – రోహిన్ రెడ్డి
4. సికింద్రాబాద్ – ఆదం సంతోష్
5. గోషామహల్ – మొగిలి సునీత

## 6 ఎమ్మెల్సీలు ఖాళీ..

ఇప్పటికే మూడు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయ్యాయి. ఈ మేరకు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డిలు మండలి సభ్యులుగా రాజీమానా చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామా చేశారు. మరోవైపు మండలిలో రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు సైతం ఖాళీగా ఉన్నాయి. దీంతో మండలిలో సంఖ్యా బలం పెంచుకునేందుకు ఖాళీల భర్తీపై సీఎం రేవంత్ నజర్ పెట్టినట్లు సమాచారం.

### రేసులో ఎవరెవరంటే..

ఈ క్రమంలోనే ప్రస్తుతం ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేసి ఓడిపోయిన నేతలు, పార్టీకి ఎంతో కాలంగా సేవ చేస్తున్న సీనియర్‌లకు ఎమ్మెల్సీ పదవులను కేటాయించాల్సి ఉంది. ఈ జాబితాలో సిటీ కాంగ్రెస్ తరఫున అంజన్ కుమార్ యాదవ్, మధుయాష్కీ గౌడ్, కేఎల్ఆర్, విజయారెడ్డి, వెన్నెల తదితరులు ఉన్నారు. ఇప్పటికే మంత్రివర్గంలో గౌడ్ సామాజిక వర్గం నుంచి మంత్రిమండలిలో పొన్నం ప్రభాకర్ ఉన్నారు. ఇదే సమయంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిలో మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా మరో మంత్రి పదవి ఈ సామాజికవర్గానికి రాదని టీపీసీసీ వర్గాలు అంటున్నాయి. ఇక రెడ్డి వర్గం నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, మరో ముగ్గురు రెడ్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి వాళ్లు మంత్రి పదవిలో ఉన్నారు. కనుక వీరికి కూడా ఎమ్మెల్సీ కోటాలో అవకాశం లేదు. ఎస్సీల తరఫున డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క ఉన్నారు. దీంతో వెన్నెలకు అవకాశాలు తక్కువేనని అర్థమవుతోంది.ఇక మిగిలింది టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ , కిసాన్ సెల్ కాంగ్రెస్, ఎన్ఎస్'యూఐ కాంగ్రెస్ లాంటి విభాగాలు సైతం ఎమ్మెల్సీ కోటాలో మంత్రి రేసులో నిలుస్తున్నాయి. మహిళా కాంగ్రెస్ తరఫున ఇప్పటికే మొగిలి సునీత గోషామహల్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.ఆయా అంశాలను అన్నింటినీ పరిగణలోకి తీసుకున్న తర్వాత ఇటు పార్టీలోనూ, అటు సామాజికవర్గం పరంగానూ అంజన్ కుమార్ యాదవ్'కు మంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు అంటున్నాయి.

### 6. నాంపల్లి - ఫిరోజ్ ఖాన్

7. సికింద్రాబాద్ కంటోన్మెంట్ – వెన్నెల
8. జూబ్లీ హిల్స్ – అజారుద్దీన్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. 7 స్థానాలు మజ్లిస్ కైవసం చేసుకుంది. ఈసారి కూడా ఎంఐఎం తమ స్థానాలను నిలబెట్టుకుంది.

### అసెంబ్లీలో చోటు దక్కని గ్రేటర్ కాంగ్రెస్..

ఇదే సమయంలో గ్రేటర్ పరిధిలోని కేవలం 8 స్థానాల్లో మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేందుకు అవకాశం ఉంటుంది. అయితే ఈసారి 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసిన కాంగ్రెస్, ఖాతా తెరవలేకపోయింది. ఫలితంగా ఈసారి గ్రేటర్ హైదరాబాద్ నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది.

### అంజన్'కే మంత్రి యోగం..

రెండు సార్లు సికింద్రాబాద్ ఎంపీగా గెలిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం ఉవ్వెత్తిన లేచిన క్రమంలో పార్లమెంటులో ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేసిన అంజన్ వైపే అధిష్టానం మొగ్గు చూపే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ



సమాచారం. ఇదే సమయంలో పార్టీకి రాష్ట స్థాయిలో వర్కింగ్ ప్రెసిడెంట్ హెూదాలో పార్టీ కోసం కష్టపడ్డ గుర్తింపు సాధించుకున్నారు. పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా హైదరాబాద్లో తన క్యాడర్ ను కాపాడుకున్నారు.అదే జరిగితే త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలి సభ్యుడిగా ఎన్నికై, తర్వాత గ్రేటర్ హైదరాబాద్ తరఫున తెలంగాణ కేబినెట్'లో మంత్రిగా అంజన్ చోటు దక్కించుకోనున్నారు.

# ఎవడీ మైనంపల్లి రోహిత్

- భారాసా మూలాలు వదలని ఓ మూర్ఖుడు
- సెక్రటేరియట్‌లో జర్నలిస్టును కొట్టిన ఎమ్మెల్యే
- తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యుల తీవ్ర ఆగ్రహం
- చంపేసానంటూ జర్నలిస్టులకు బెదిరింపులా.?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సోమవారం రోజున సచివాలయంలో సీనియర్ జర్నలిస్ట్ సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీద కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గల్లా పట్టుకుని 'నిన్ను చంపేస్తా' అంటూ దాడికి పాల్పడ్డాడు.తోటి జర్నలిస్టులు కలుగజేసుకుని విడిపించగా గ్రౌండ్ ఫ్లోర్లో ఒకసారి, పార్కింగ్ వద్ద మరోసారి జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి మీద బెదిరింపులకు పాల్పడ్డ ఎమ్మెల్యే రోహిత్.

70 ఏళ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చరిత్రలో సెక్రటేరియట్‌లో జర్నలిస్టుల మీద భౌతిక దాడి జరిగిన ఘటనలు ఒక్కటి కూడా లేవు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టులపై దాడులు ప్రారంభమైనయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


సంఘటన మీద ఇప్పటి దాకా ఒక్క మీడియా సంస్థ కానీ, ఒక్క జర్నలిస్టు కానీ, ఇతర జర్నలిస్టు సంఘాలు ఎప్పటిలాగే పెదవి విప్పకపోవడం గమనార్హం.

### ఇదేనా తెలంగాణ కోరుకున్న మార్పు?

జర్నలిస్టు రేవంత్ రెడ్డి ... ఈ మైనంపల్లి రోహిత్ ను అడ్డంగా తొక్కేయండి. లేదంటే మీకు బాడ్ నేమ్. అంటూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరింది ఒక ప్రజా ప్రతినిధి అయ్యుండి జర్నలిస్టులతో ఎలా మెలగాలో కూడా తెలియని వ్యక్తి ఇక ప్రజలకు ఏం సేవ చేస్తాడని సేవా భవంతో కాకుండాగుండాయిజం తో ప్రజలను సైతం భయభ్రాంతులకు గురి చేసే అవకాశాలు లేకపోలేదని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## చిన్నపిల్లలచే బిక్షాటన చేయిస్తే కఠిన చర్యలు

**– జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** పిల్లలను అపహరించి వ్యబిచారం లోనికి దింపడం , అమ్మడం, బలవంతపు వెట్టి చాకిరీ, బలవంతపు బిక్షాటన, పిల్లలను బందించి పని చేయించడం, పిల్లల అవయవాలను అమ్ముకోవడం మరియు అక్రమంగా దత్తత తీసుకోవడం వంటి కార్యకలాపాలు మానవ అక్రమ రవాణాకింద వస్తాయి పై కార్యకలాపాలు చేసే వారికి చట్టప్రకారం చర్యలు తీసుకుని త్వరితగతన శిక్షలు పడే విధంగా చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ చర్యలకు ఎవరైనా పాల్పడితే 8712656810 నెంబర్ ఫోన్ చేసి సమాచారం అందించగలరు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తప్పిపోయిన, వదిలివేయబడిన కార్మికులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి, రక్షించి వారి తల్లి దండ్రులకు అప్పగించి , బలవంతంగా బిక్షాటన చేయించిన వారిపై వెట్టి చాకిరి చేయించిన వారిపై తగిన క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకునే విదంగా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు.

# కేసీఆర్ చెప్పారు

# ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ గెలిచారు

- రామగుండంలో ఎవరు గెలిస్తే, రాష్ట్రంలో అదే ప్రభుత్వం వస్తుందన్న కేసీఆర్
- ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
- తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ 'పై 56 వేల మెజారిటీతో గెలుపు

**రామగుండం (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలోని కీలకమైన పారిశ్రామిక ప్రాంతం రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కనీవినీ ఎరుగని మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### ప్రచారంలో కేసీఆర్ ఏం చెప్పారంటే..

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్, అప్పటి సీఎం కేసీఆర్ రామగుండం సభలో భాగంగా ఓ ఆసక్తికరంగా ఓ మాట చెప్పారు. రామగుండంలో ఎవరైతే గెలుస్తారో అక్కడ ఆ సర్కారే ఉంటుంది అన్నారు. అప్పటి సీఎం హెూదాలో కేసీఆర్ మాట ఎన్నికల ఫలితాలతో నిజం అయ్యింది.

### కేసీఆర్ మాటతో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు..

ఎందుకంటే రామగుండం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ 56 వేల 794 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్'పై భారీ విజయం సాధించారు. ఇదే సమయంలో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. దీంతో కేసీఆర్ ప్రసంగంపై నియోజకవర్గం ప్రజలు నవ్వులు పూయిస్తున్నారు.

### ఎన్నికల ప్రచారంలో రాజ్ ఠాకూర్..

ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా రామగుండం నియోజకవర్గం పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నాం. ఈ ప్రాంత శాసనసభ్యుడు పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ ఆయన దోపిడీకి తెరలేపాడు. ప్రజల సమస్యలను గాలికి వదిలేశరు,

సమస్యలు తీరక ప్రభుత్వాన్ని విమర్శించినా, ప్రశ్నించినా ఒత్తిడి చేయడం, బెదిరించడం, అక్రమ కేసులు బనాయించేవారు.రామగుండం ప్రాంతం ఒకప్పుడు పెద్దనగరంగా ఉండేదని ఇప్పుడు అంతా బొందలగడ్డగా మార్చారు. పారిశ్రామిక ప్రాంతంలో వ్యాపారాలు జరగక ఇతర ప్రాంతాలకు వలసపోయే దుస్థితి దాపురించింది.పాపం అని ఓటు వేస్తే మనకే శాపంగా మారాదని విమర్శించారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లు కొనేందుకు ప్రయత్నించారు. ప్రజాహితం కోరుకునే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే మన ఓటు వేయాలి. రిరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రతి కుటుంబానికి రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. బలహీన వర్గాలకు, పేద ప్రజలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తాం.

### కేసీఆర్ మాటలను నమ్మని రామగుండం ప్రజానీకం..




ఆగమాగం చెప్పిండు మా చిన్నయ్య చెప్పిండు మా బామ్మర్ది చెప్పిండు అని ఓటేస్తే, విచక్షణ రహితంగా ఓటేస్తే గోల్ మాల్ అయ్యే పరిస్థితి ఉంటది. అంతేకదా. ఎందుకంటే వచ్చే ఐదు సంవత్సరాల రాష్ట్ర భవిష్యత్తు రామగుండం గోదావరిఖని భవిష్యత్ మీ అందరి భవిష్యత్తు మీ తలరాతను కూడా రాస్తది మీ ఓటు అందుకే ఆగమాగం కావొద్దని నేను చెప్పేది. కొంచెం ఆలోచన చేసి ఎవలు వస్తే మంచిదో మంచి పద్ధతిలో ఈ రాష్ట్రం ఎవల చేతులో ఉంటే సురక్షితంగా ఉంటది రామగుండం కూడా ఎవల చేతులో ఉంటే సురక్షితంగా ఉంటది, అని మీరు ఆలోచించి ఓటేస్తే మంచిది. పార్టీల చరిత్ర, అభ్యర్థుల చరిత్ర ఏందో తెలుసుకోవాలి.

**– బీఆర్ఎస్ ప్రెసిడెంట్,**

విద్యుత్ రంగంలోనూ 200 యూనిట్ల వరకు ప్రతీ ఇంటికీ ఉచిత విద్యుత్ ఇస్తాం. టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తాం. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు శాంక్షన్ చేస్తాం. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 6 గ్యారెంటీ స్కీములను అమలు చేస్తాం. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజలకు అండగా ఉంటాం. ఇది ప్రతి ఒక్క రామగుండం ఓటర్ ఆలోచించుకుని ఓట్లేయాలి.

### అప్పటి సీఎం కేసీఆర్ ఎన్నికల ఫలితాలు ఏం చెప్పాయి..

రామగుండం నియోజకవర్గ చరిత్రలోనే కాంగ్రెస్ అభ్యర్థిగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అతిభారీ మెజారిటీతో రికార్డు సృష్టించారు. ఈ మేరకు 92 వేల 227 ఓట్లను సాధించారు. ఫలితంగా 56, 794 ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించేశారు.

### చరిత్ర సృష్టించిన ఠాకూర్..



అనంతరం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం సందర్భంగా చరిత్రలోనే మొదటిసారిగా సింగరేణి కార్మికుల యూనిఫారంతో అసెంబ్లీలో అడుగుపెట్టి రామగుండం ప్రజల విజయబావుటా ఎగరేశారు. రాష్ట్రానికి వెలుగులు పెంచుతున్న సింగరేణి రామగుండం ప్రాంతం నుంచి శాసనసభకు ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నా. కార్మికుల సమస్యలను అసెంబ్లీ సాక్షిగా వినిపిస్తా. అండగా ఉంటా.

**- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం**



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588